తెలుగు దినపత్రిక

# సిరి

People's Voice వార్త పత్రిక

RNI TG TEL/ 26/A0381

31-07-2026

శుక్రవారం హైదరాబాద్

సంపుటి: (volume): 1

సంచిక: (ISSUE): 173

PUBLISHED FROM HYDERABAD  పేజీలు-8  వెల:రూ.4 /–



తెలుగు దినపత్రిక

సిరి People's Voice వార్తపత్రిక

RNI:TGTEL/26/A0381

siridailynews@gmail.com

/siridailynews

@siridailynews

విలేకరులు కావలెను

ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.

99897 78881, 7702344303, 9440451575





# అంతా నాకే కావాలి!

**ఉద్యోగం ఓ వైపు.. బినామీ కాంట్రాక్టు పనులు మరో వైపు**

- లక్షల్లో ఆర్జించి కుటుంబీకుల ఖాతాల్లోకి అక్రమ నిధుల మళ్లింపు
- లంచాల కోసం జాతీయ బ్యాంకులో కుటుంబ సభ్యుల పేరిట ఖాతా?
- సాధారణ గృహిణి ఖాతాలో ఏకంగా రూ. 30 లక్షల డిజిటల్ లావాదేవీలు
- మాజీ ఉద్యోగి అనుభవంతో కోట్లు కొల్లగొడుతున్న ఏడీఈ తులసీరామ్
- ఆఫీసు సిబ్బంది కంటే ముందే ప్రత్యక్షం
- సీసీ టీవీ ఫుటేజీల్లో వెలుగుచూసిన సంచలనాలు
- అడ్డగోలు సంపాదన దాచేందుకు అక్రమ మార్గాలు
- విద్యుత్ శాఖలో హాట్ టాపిక్
- అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇస్నాపూర్ విద్యుత్ ఏడీఈ తులసీరామ్ హంగామా



**నిఘా విభాగం, సిరి న్యూస్:**

ఇస్నాపూర్ ప్రస్తుత ఏడీఈగా పనిచేస్తున్న తులసీరామ్ తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని సొంత ఆర్జన కోసం విద్యుత్ సంస్థకు కోట్లాది రూపాయల నష్టం కలిగించిన విషయం విదితమే. అయితే, ఈ అక్రమాలు అంతటితో ఆగలేదు. ఇస్నాపూర్ సబ్ డివిజన్ పరిధిలోని పారిశ్రామికవాడలో విద్యుత్ బినామీలతో పనులు చేయిస్తూ, ఆయనే స్వయంగా కాంట్రాక్టర్‌గా అవతారమెత్తి చలామణి అవుతున్న వైనం 'సిరి న్యూస్' నిఘాలో వెలుగుచూసింది. సబ్ డివిజన్ కార్యాలయానికి ఏ దరఖాస్తు వచ్చినా పరిశీలించే అధికారం ఏడీఈకే ఉంటుంది. ఇదే అదునుగా వచ్చిన ప్రతి దరఖాస్తుదారుడితో తన బినామీల ద్వారా మాట్లాడించి, 'పని తాను చేస్తే అంచనాల వ్యయం తక్కువవుతుంది' అని నమ్మబలుకుతున్నారట. స్వయంగా అధికారే కాంట్రాక్ట్ చేస్తాననడంతో వినియోగదారులు సైతం వేరే దారి లేక సదరు ఏడీఈ సూచించిన బినామీలకే కాంట్రాక్టులు కట్టబెడుతున్నారు.

మిగతా 2వ పేజీలో..



SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF TG LIMITED

Estimate Number : E-2025-90-01-12-01-136

Hence, the estimate has been prepared and submitted for an early sanction please

| Division | : DE/OP/SANGAREDDY | Section | : AE OP ISNAPUR |
|---|---|---|---|
| Project Type | : SC-Extension of Supply (HT-33KV) | Cost Center | : 190112101 |
| Estimate No. | : E-2025-90-01-12-01-136 | Estimate Description | : E/S of Addl. 301KVA to M/s |

Work to be executed by : CONSUMER

| CSC Ren no | Appl. Name | HT/LT | Cat 1 | Sub Cat 1 | C.L1 | Cat 2 | Sub_cat 2 | C.L2 | Bi-Mon. | Doc Rec | Ser Con | Exst. Load |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HT56455137 | M/s VALENTIS LABORATORIES | HT | 01 | 033 | 1,501.00 | 00 | 00 | 0.00 |  | X |  | 1,200.00 |

| | |
|---|---|
| Total Estimate Cost (Gross): | 14024705.01 |
| Less Credits : | 0.00 |
| Estimate Cost (Net) : | 14024705.01 |

| SL.No. | Proposals involves | Total in Rs. |
|---|---|---|
| 1 | 10 - 33KV VCB AT SS | 2143342.5634 |
| 2 | 30 - 33KV LINE | 7884601.6989 |
| 3 | 50 - 04POLE STRUCTURE AT CONSUMER PREMISES | 1418255.1682 |
| 4 | 70 - 33KV METERING EQUIPMENT | 2478505.5848 |

Divisional Engineer Elecl. Operation: TGSPDCL Sangareddy

Asst. Divisional Engineer Operation: TGSPDCL Isnapur Sub-Division

ఇదే సాక్ష్యం.. కోటి నలభై లక్షల పై చిలుకు అంచనాలపై ఏడీఈ, డీఈ. సంతకాలు..



SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF TG LIMITED

Estimate Number : E-2025-90-01-12-01-136

Hence, the estimate has been prepared and submitted for an early sanction please.

| Division | : DE/OP/SANGAREDDY | Section | : AE OP ISNAPUR |
|---|---|---|---|
| Project Type | : SC-Extension of Supply (HT-33KV) | Cost Center | : 190112101 |
| User Status | : ADE NBGD | System Status | : CRTD AVAC |
| Estimate Approved date | : | Estimate Sanctioned By | : |

Work to be executed by : CONSUMER

| CSC Ren no. | Appl. Name | HT/LT | Cat. 1 | Sub. Cat.1 | C.L1 | Cat. 2 | Sub_cat.2 | C.L2 | Bi-Mon. | Doc. Rec. | Ser. Con. | Exst. Load |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HT56455137 | M/s VALENTIS LABORATORIES | HT | 01 | 033 | 1,501.00 | 00 | 00 | 0.00 |  | X |  | 1,200.00 |

| | |
|---|---|
| Total Estimate Cost (Gross): | 2717202.93 |
| Less Credits : | 0.00 |
| Estimate Cost (Net) : | 2717202.93 |

| SL.No. | Proposals involves | Total in Rs. |
|---|---|---|
| 1 | 30 - 33KV LINE | 181907.4348 |
| 2 | 50 - 04 | 107.675 |
| 3 | 70 - 33KV METERING EQUIPMENT IN-DOOR | 2359306.439 |
| 4 | 90 - 33kv Line AB Switch | 175881.3846 |

రెండవసారి మార్చి పంపాక అంచనా ఇది..

# సీఎండీ గారూ... ఇదిగో సాక్ష్యం..!

- అవినీతి అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోండి ..

- అంచనాలు మొదట ఎందుకు పెంచారు?
- ట్రాన్స్కో ఆదేశాలు పాటించలేదని నాటి డీఈఈ ఇచ్చిన లేఖను తప్పంటారా?
- అక్రమార్కుడైన అధికారిని కాపాడటానికి అబద్ధపు ప్రచారాలు ఎందుకు?
- లంచాల కోసం కుటుంబ సభ్యుల పేరిట కరెంట్ అకౌంట్ తెరిచిన అధికారికి వత్తాసా?
- తప్పులు కప్పిపుచ్చుకోవడానికి యాజమాన్యం తప్పుడు ప్రకటనలు ఇస్తుందా?
- వాస్తవాలు రాస్తే 'సిరి పత్రిక' విశ్వసనీయతనే ప్రశ్నిస్తారా?
- టీజీఎస్పీడీసీఎల్ పీఆర్వో ప్రకటనపై ఘాటుగా స్పందించిన 'సిరి' యాజమాన్యం!
- కనీస క్షేత్రస్థాయి విచారణ లేకుండా పీఆర్వో పేరిట ప్రకటన విడుదల చేయడం వెనుక ఉన్న అంతరార్థమేంటి?

2



SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LIMITED
"Save Energy Save Nation"

Office of the, Divisional Engineer Electrical, Operation/TGSPDCL, Sangareddy.

Memo No. DEE/OP/SNG/Comml/F.No. /D.No. 2388/25, Dt:- 24-09.2025.

Sir,

Sub:- Elecy- TGSPDCL- Operation Division Sangareddy- HT Application for additional load of 301KVA CMD with connected load of 796HP to the existing 1200KVA CMD with connected load of 2606HP thus making total to 1501KVA CMD with connected load of 3400HP under HT Cat-I duly converting 11KV to 33KV supply to M/s VALENTIS LABORATORIES PVT LTD at PLOT NO.31&32, IDA PHASE-II PASHAMAILARM(V), Patancheru(M) in Isnapur Section, Isnapur Sub-Division in Sangareddy Division of Sangereddy Circle- Returned with Remarks- Requested- Reg.

ట్రాన్స్కో ఉత్తర్వులకు విరుద్ధంగా అంచనాలో 33కేవీ ఫీడర్ 3 బదులుగా ఫీడర్-1 వేశారని అంచనా తిరస్కరిస్తూ ఏడిఈకి సంగారెడ్డి డీఈఈ రాసిన లేఖ

33 కేవీ ఫీడర్ ట్యాపింగ్ చేసేటప్పుడు ఫోర్ పోల్ స్ట్రక్చర్ వేయాలని ఉన్న అధికారిక ఉత్తర్వులు



SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LIMITED

O/o. the Chief General Manager (Commercial), TSSPDCL, Ground Floor, Corporate Office, Mint Compound, Hyderabad.

Memo No. CGM (C)/ SE(C)/ DE(C)/ ADE-I/D.No. /2022-23, Dt: -02-2023

Sub:- TSSPDCL – COMML – Extension of 33 KV supply for release of new HT services whose load is below 5 MVA in Rural Circles on 33 KV mixed feeders – Instructions issued - Reg.

Ref:- Note Approved file No.499882

In the reference cited, above, the Chairman and Managing Director/TSSPDCL has accorded approval in Non-GHMC areas for releasing of new 33 KV services with CMD from 1501 KVA to 5000 KVA by tapping on 33 KV mixed feeders which are feeding 33/11 KV substations duly providing 4 pole structure at tapping point with AB switch

# సూపర్ ఎల్ నినోపై అప్రమత్తం చేయాలి

- రిజర్వాయర్లలో నీటిని తాగునీటికి వినియోగించాలి
- ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా అవగాహన కల్పించాలి
- వ్యవసాయ మంత్రి తుమ్మల



3



3

# ఎగుమతుల వృద్ధికి కార్యాచరణ రూపొందించాలి

- ఎగుమతులకు అనుకూలమైన విధానాల అమలుపై ప్రత్యేక దృష్టి
- రాష్ట్ర ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో సీఎస్ సంజయ్ జాజు

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



- భారీ వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ
- డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులతో మంత్రి పొంగులేటి టెలికాన్ఫరెన్స్

3



# పదవిలో ఉన్నా సామాన్యుడిలా కోర్టుకు హాజరు

- ఆదర్శంగా నిలిచిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, జూలై 30, సిరి న్యూస్ :**

న్యాయస్థానాలు, చట్టం పట్ల అపారమైన గౌరవాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చాటుకుని ఆదర్శంగా నిలిచారు. నాటి కొత్తగూడెం బీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కుమారుడు వనమా రాఘవేంద్రరావు(రాఘవ)

మిగతా 3వ పేజీలో..

# ఇంజనీరింగ్ విద్యార్థులను 'క్రిమినల్ వేస్ట్' అంటావా?



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలి
- 32 నెలలైనా ఓపీఎస్, ఆరు నెలల్లో ఇస్తామన్న పీఆర్సీ ఏవీ?
- ప్రశ్నించే గొంతుకలపై ఏసీబీ, సీఐడీలతో అక్రమ కేసులు..
- ఉద్యోగులకు అండగా బీఆర్ఎస్.. ఎవరూ భయపడొద్దు
- మాజీ మంత్రి హరీష్ రావు

2

# అంగన్‌వాడీల్లో మౌలిక వసతులకు పెద్దపీట

- జాప్యం లేకుండా పాలు, బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు చేయాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూలై 30, సిరి న్యూస్ :**

రాష్ట్రంలోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో వంద శాతం టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ సదుపాయాలు అందుబాటులోకి వాలని అధికారులను మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

మిగతా 3వ పేజీలో..





# నంది పంప్‌హౌజ్ ద్వారా ఎత్తిపోతలు

**పెద్దపల్లి, జూలై 30, సిరి న్యూస్ :**

కాళేశ్వరం ప్రాజెక్టు అనుబంధ లింక్ 2 ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని నంది పంప్ హౌస్ ద్వారా గోదావరి జలాల ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం మధ్యాహ్నం నుంచి ఇక్కడి పంపుహౌస్ నుంచి నీటి ఎత్తిపోతల ప్రక్రియ మొదలుపెట్టిన విషయం తెలిసిందే. గురువారం కూడా నీటి ఎత్తిపోతలు కొనసాగాయి. 1,4,5,6 మోటార్ల ద్వారా నీటిని పంపింగ్ చేస్తున్నారు. ఒక్కో మోటార్

మిగతా 3వ పేజీలో..



# ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

- పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి, ప్రాణహిత నదులు
- మేడిగడ్డ వద్ద వరద ఉధృతితో 85 గేట్లు ఎత్తివేత..
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పెరిగిన వరద ఉధృతి
- కడెం జలాశయానికి భారీగా వరద నీరు చేరిక
- ములుగు జిల్లా బొగత జలపాతం సందర్శన నిలిపివేత

3





## ప్రమాదకరంగా మారిన మంబాపూర్
# పటేల్ చెరువు అలుగు

- దెబ్బతిన్న అలుగు రైతుల రాకపోకలకు ముప్పు
- వర్షాకాలానికి ముందే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్

**గుమ్మడిదల, జూలై 30 (సిరి న్యూస్):**

గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామ సమీపంలో ఉన్న పటేల్ చెరువు అలుగు దెబ్బతిని ప్రమాదకరంగా మారడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలు, వరద నీటి ఉద్ధృతి కారణంగా చెరువు అలుగు కొంత భాగం కొట్టుకుపోవడంతో ప్రస్తుతం రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గతంలో అలుగు వద్ద రెండు వైపులా సిమెంట్ కాంక్రీటుతో రక్షణ గోడలు, బ్రిడ్జి తరహా నిర్మాణం చేపట్టినప్పటికీ, వరద నీటి ఒత్తిడిని తట్టుకోలేక ఒక వైపు నిర్మాణం పూర్తిగా దెబ్బతింది. అప్పటి నుంచి ఏడాది గడిచినా అలుగు మరమ్మత్తులపై సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం తగిన చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు.

**వ్యవసాయానికి ప్రధాన మార్గమే ప్రమాదకరం**

గుమ్మడిదల నుంచి మంబాపూర్ పరిధిలోని వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులకు ఈ అలుగు మార్గమే ప్రధాన దారి. ప్రతిరోజూ ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు, ఇతర వాహనాలు ఈ దారిలోనే రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే అలుగు దెబ్బతినడంతో వాహనాలు సురక్షితంగా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వర్షాల సమయంలో మట్టి జారిపోవడం, రాత్రివేళల్లో సరైన వెలుతురు లేకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి కొత్తగా వచ్చే వారు అలుగు పరిస్థితి తెలియక ఈ మార్గంలో ప్రయాణిస్తే ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.

**ముందస్తు చర్యలు తీసుకోవాలి**

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించి దెబ్బతిన్న అలుగును పరిశీలించి అత్యవసర మరమ్మత్తులు చేపట్టాలని రైతులు, గ్రామస్థులు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే పరిస్థితి రాకుండా ముందస్తు చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలు, రైతుల రాకపోకలకు భద్రత కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఇంజనీరింగ్ విద్యార్థులను
# 'క్రిమినల్ వేస్ట్' అంటావా?

**సిద్దిపేట, జూలై 30, సిరి న్యూస్:**



ప్రపంచ దేశాల్లో ప్రతిభ చాటుతూ రాష్ట్రానికి, దేశానికి పేరు తెస్తున్న ఇంజినీరింగ్ విద్యార్థులను 'క్రిమినల్ వేస్ట్' అంటూ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం అత్యంత దురదృష్టకరమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత తన్నీరు హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. విద్యార్థులకు కనీసం దరఖాస్తు రాయడం కూడా రాదని వ్యాఖ్యానించడం ద్వారా ఉపాధ్యాయ లోకాన్నే అవమానించారని, ముఖ్యమంత్రి వెం టనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ఇంజినీ రింగ్ విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో సీపీఎస్ ఉద్యోగులు నిర్వహించిన "జన చైతన్య యాత్ర"లో పాల్గొని వారికి సంఘీభావం ప్రక టించిన హరీశ్రావు మాట్లాడుతూ, సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధా నం (ఓపీఎస్)ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఆరు నెలల్లో పీఆర్సీ, పెండింగ్ డీఏలు, ఈహెచ్ఎస్, ఓపీఎస్ అమలు చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శిం చారు. ప్రభుత్వం ఏర్పడి 32 నెలలు గడిచినా ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదని, ఉద్యోగులు అన్ని వేదికలపై విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం స్పందించకపోవడంతోనే రోడ్డెక్కాల్సిన పరి స్థితి వచ్చిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు పనిచేసే ఉద్యోగులను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలు ఏవీ నిలవలేదని, ఉద్యోగుల ఆవేదనకు ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నిధులను కూడా ఎనిమిది నెలల పాటు ప్రభుత్వం జమ చేయలేదని, బీఆర్ఎస్ అసెం బ్లీలో నిలదీయడంతోనే వాటిని చెల్లించడం ప్రా రంభించిందని ఆరోపించారు. రెండున్నరేళ్లుగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించలేదని, మెగా డీఎస్సీ హామీ కూడా అమ లు కాలేదని.. విద్యాశాఖలో ఇన్ని సమస్యలు ఉండగా వాటిని పరిష్కరించాల్సిన ముఖ్యమంత్రి వి ద్యార్థులను, ఉపాధ్యాయులను కించపరిచేలా మాట్లాడటం తగదన్నారు. ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులు, విజిలెన్స్, ఏసీబీ, సీఐడీ విచారణలతో అణిచివేసే ప్రయత్నం చే స్తోందని ఆరోపించిన హరీశ్రావు, ఉద్యోగులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యోగుల సమ స్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అవసరమైతే సభను స్తంభింపజేసైనా వారి హక్కుల కోసం పోరాడతామని స్పష్టం చేశారు. సీపీఎస్ రద్దు, ఓపీఎస్ అమలు సహా ఉద్యోగుల అన్ని న్యాయమైన డిమాండ్ల సాధన కోసం బీఆర్ఎస్ పూర్తి అండదండలు అందిస్తుందని హామీ ఇచ్చారు.

# అంతా నాకే కావాలి!

**మొదటిపేజీ తరువాయి**

**డబుల్ ధమాకా.. లంచాల డబ్బు కోసం అకౌంట్!**

ఇస్నాపూర్ ఏడీఈ తులసీరామ్ తన పరిధిలో ఒకవైపు అధికారిగా వచ్చే పర్సంటేజీలు, మరోవైపు కాంట్రాక్టు ద్వారా వచ్చే భారీ లాభాలను వివిధ డిజిటల్ అకౌంట్లలో వేయిస్తున్నట్లు తెలిసింది. ఇస్నాపూర్ పారిశ్రామిక ప్రాంతం కావడంతో నిత్యం లక్షలాది రూపాయల పనులు జరుగుతుంటాయి. ఈ లావాదేవీలన్నీ నగదు రూపంలో తీసుకోకుండా, నిఘా వర్గాలకు దొరకకూడదనే ఉద్దేశంతో డిజిటల్ పేమెంట్లను నేరుగా కాకుండా బినామీల ఖాతాల ద్వారా తీసుకుంటున్నట్లు ఆధారాలు లభించాయి.

**కుటుంబ సభ్యుల పేరిట అకౌంట్!**

కొన్ని సందర్భాల్లో 'అందరినీ నమ్మలేం కదా!' అనుకున్నారో ఏమో కానీ, ఏకంగా తన కుటుంబ సభ్యుల పేరున హైదరాబాద్ నగరంలోని ఒక జాతీయ బ్యాంకులో ఖాతా సంఖ్య xxxxxxxxx4610 తో అకౌంట్ తెరిచారని తెలుస్తోంది. ఎలాంటి ఇబ్బంది లేని లంచాల వసూళ్లను నేరుగా ఈ ఖాతాకే బదిలీ చేయిస్తున్నారు. దానికి తోడు ఆ ఖాతాలోకి ఏకంగా ఒకేసారి రూ. 3 లక్షల ఆర్టీజీఎస్ బదిలీ అయిందంటే డిజిటల్ బ్రైబ్ ఎంత దర్జాగా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఈ ఒక్క ఖాతాలోనే ఏకంగా రూ. 30 లక్షల వరకు అక్రమ లావాదేవీలు జరిగినట్లు సమాచారం!



**మాజీ ఉద్యోగితో ద్వారా ఖాతా..?**

ఇదివరకు లంచాల డబ్బులు ఎలా డిజిటల్ రూపంలో తీసుకోవాలో తెలిసిన ఘనుడైన ఒక మాజీ ఆర్టీసియన్ ఉద్యోగి అనుభవాన్ని తులసీరామ్ భలేగా వాడుకుంటున్నారు. ఆయనను నిత్యం తనతో పాటే సబ్ డివిజనల్ కార్యాలయంలో పెట్టుకోవడం, డిజిటల్ లంచాలన్నీ అతను సూచించిన ఖాతాల్లోకే పంపేలా ప్లాన్ చేస్తున్నారనే తీవ్ర ఆరోపణలు ఉన్నాయి.

**అనుభవాన్ని వాడేస్తూ.. కోట్లు ఆర్జిస్తూ!**

మాజీ ఆర్టీసియన్ ఉద్యోగికి వినియోగదారులతో ఎలా డీల్ చేయాలి, లంచం డబ్బులను డిజిటల్ రూపంలో ఎలా మార్చాలనే దానిపై పూర్తి పట్టు ఉంది. ఆ అనుభవం తన అక్రమార్జనకు పనికొస్తుందని భావించిన ఏడీఈ, అతని ద్వారా లక్షలాది రూపాయల నిధులను ఖాతాల్లోకి మళ్లిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా గొలుసుకట్టు మార్గంలో ఆయనకు చేరిన డబ్బులు కోట్లలో ఉంటాయని విద్యుత్ శాఖ వర్గాలే గుసగుసలాడుతున్నాయి.

**సీసీ టీవీ ఫుటేజీల్లో మాజీ ఉద్యోగి రచ్చ**

నిత్యం విద్యుత్ శాఖతో ఎలాంటి సంబంధం లేని ఒక మాజీ ఆర్టీసియన్ ఇస్నాపూర్ ఆఫీసులోనే తిష్ఠ వేయడంపై పలు అనుమానాలు రావడంతో 'సిరి న్యూస్' లోతుగా పరిశోధించింది. ఈ పరిశోధనలో ఆయన ఆధ్వర్యంలో జరిగిన లక్షలాది రూపాయల ఆర్థిక లావాదేవీలు వెలుగులోకి వచ్చాయి. ఉద్యోగ విరమణ చేసిన వ్యక్తిని కేవలం డిజిటల్ బ్రైబ్ మేనేజర్గా వాడుకుంటున్నారు. ఆఫీసులో పనిచేసే రెగ్యులర్ సిబ్బంది కంటే ముందే ఈ మాజీ ఉద్యోగి రోజూ ఆఫీసుకు చేరుకోవడం, సీసీ టీవీ పుటేజీలను పరిశీలిస్తే స్పష్టంగా ఆధారాలతో సహా బయటపడుతోంది.

# సీఎండీ గారూ... ఇదిగో సాక్ష్యం..!

**నిఘా విభాగం, సిరి న్యూస్:**

సంగారెడ్డి డివిజన్ పరిధిలోని ఇస్నాపూర్ సబ్ డివిజనల్ అధికారి అక్రమాలపై కళ్ళకు కట్టినట్టు చూపిన 'సిరి' కథనంపై టీజీఎస్పీడీసీఎల్ పీఆర్ఓ పేరిట ఒక ప్రకటన విడులైంది. అందులో అసలు అధికారుల తప్పిదం ఏమిలేదని సిరి కథనమే ఆవాస్తామంటు తప్పుడు ప్రకటన విడుదల చేసింది. అంచనా వేసింది కేవలం రూ. 27 లక్షలకు మాత్రమే అని కనీస విచారణ లేకుండా ప్రకటించడం ఎన్నో అనుమాలకు తావిస్తోంది.

**తప్పు చేసి తప్పుడు ప్రకటనలా?**

ఇస్నాపూర్ సబ్ డివిజనల్ అధికారి స్వయంగా 03.09.2025 నాడు సంతకం చేసిన అంచనా ఇది. అందులో అంచనా రూ.1,40,24,705 నమోదైంది. అంటే అధికారి తన ఇష్టానికి అంచనా నమోదు చేయడం ఆపై తగ్గించడం అనేది వ్యక్తిగా అతనికున్న విచక్షణ అధికారమా లేక విద్యుత్ శాఖలో ఎప్పుడు ఏదైనా చేయొచ్చా? అనే దానికి తప్పుడు ప్రకటన చేసిన యాజమాన్యం సమాధానం చెప్పాలి. వాళ్లే అంచనాలు నమోదు చేస్తారు. ఆ అంచనాలు ఎస్ఈ వరకు వెళ్తాయి. ఆపై వెనక్కి వస్తాయ్.. మళ్లీ అంచనాలు తగ్గిస్తారు. నిబంధనలు తుంగలోతొక్కి విద్యుత్ శాఖకు ఆర్థిక నష్టం కలిగిస్తారు. ఇదే విషయాన్ని 'సిరి' కళ్ళకు కట్టినట్టు చూపింది. కానీ వాస్తవాన్ని వక్రీకరించి అధికారి చేసిన తప్పును వెనకేసుకు రావడానికి యాజమాన్యం చేసిన ప్రయత్నం దేనికి సంకేతం? ఇలాంటి తప్పులను సవరించి, తప్పుడు పనులను చేసిన అధికారిపై చర్య తీసుకోవాల్సిన యాజమాన్యం ఒక పత్రిక వార్త విశ్వసనీయతను శంకిస్తారా?

**ట్రాన్స్కో ఉత్తర్వులను ఉల్లంఘించారని అప్పటి డీఈఈ లేక రాసారు! ఇది కూడా అబద్ధమా?**

వాలెన్టిస్ లాబొరేటరీస్ కు సంబంధించి లోడ్ పెంపుదల, 11 కేవీ నుండి 33 కేవీ లైన్ మార్పుకు దరఖాస్తు వచ్చింది. ఆ దరఖాస్తులో మొదటగా వేసిన అంచనాలో ఒక కోటి నలభై లక్షల పైచిలుకు వ్యయాన్ని చూపారు. ఆ అంచనాలో ట్రాన్స్కో నిబంధనలు ఉల్లంఘించారని పేర్కొంటూ 24.09.2025 న అప్పటి డీఈఈ లక్ష్మణ్ లేక రాసిందినిజం కాదా? అందులో ఈపీఐపీ3 కు ట్రాన్స్కో అనుమతి ఇస్తే అంచనాలో ఈపీఐపీ1 నుండి ఫీడర్ ట్యాపింగ్ ఎలా చేస్తారని ప్రశ్నించింది వాస్తవం కాదా? 'సిరి' కథనంపై తప్పుడు ప్రచారం చేసిన యాజమాన్యం చెప్పాలి?

**మీరిచ్చిన ఆదేశాలే తప్పంటారా? అవి పాటించకున్నా సమర్థిస్తారా?**

ఎచ్టీ సర్వీసు కు 1501 పైనుండి 5000 ఎంవీఏ వరకు 33 కేవీ లైన్ టాపింగ్ ఇచ్చినపుడు ఫోర్ పోలె స్ట్రక్చర్ వేయాలని సిజిఎమ్ కమర్షియల్ 2023 లో ఇచ్చిన ఆదేశాలు అబద్ధమా? ఒకవేళ నిజమైతే వాలెన్టిస్ లాబరేటరీస్ కు వేసిన అంచనాలో నిబంధనలు పాటించకుండా ఫోర్ పోల్ స్ట్రక్చర్ వేయకపోవడం వాస్తవం కాదా..? నిబంధనల ప్రకారం ఇన్ అండ్ అవుట్ వేయాలన్న ఉత్తర్వులను ఉల్లంఘించింది నిజమో కాదో వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**క్షేత్ర స్థాయిలో విచారణ లేకుండా ప్రకటన ఎలా ఇస్తారు?**

సంగారెడ్డి సర్కిల్ ఇస్నాపూర్ సబ్ డివిజనల్ అధికారి నిర్భయంగా అంచనా వేసింది వాస్తవం. అది ఎస్ఈ వరకు వెళ్ళింది నిజం. ట్రాన్స్కో నిబంధనలు ఉల్లంఘించారని చెబుతూ అప్పటి డిఈఈ వచ్చిన అంచనా ఇస్నాపూర్ ఏడీఈకి తిప్పి పంపింది వాస్తవం. ఆ ఆధారాలన్నీ ఉన్నా, అధికారులు ఇచ్చిన తప్పుడు సమాచారాన్ని కనీసం విచారించకుండా వాస్తవాన్ని రాసిన సిరి పత్రిక కథనాన్ని అవాస్తవంగా ప్రచారం చేయడం తగదు. ఇస్నాపూర్ ఏడీఈ కేవలం డబ్బులకోసం చేసిన తప్పుడు అంచనాలు ఇది ఒకటే కాదు లెక్కలేనన్ని!

**క్షేత్ర స్థాయి పరిశీలన ఇదేనా సీఎండి గారు..!**

క్షేత్ర స్థాయిలో అధికారులను ఉండేలా చర్యలు తీసుకుంటున్న సీఎండీ ఇస్నాపూర్ లో జరిగింది కోటి రూపాయల అంచనా మార్పు మాత్రమే కాదు కోట్లాది రూపాయలు సంస్థ ఆర్థిక నష్టం కూడా. కొందరు అధికారులు తమ తప్పు కప్పిపుచ్చుకోడానికి ఇచ్చిన తప్పుడు సమాచారాన్ని కనీస విచారణ లేకుండా అంచనా నిబంధనలకు అనుగుణంగానే ఉందని ప్రకటన ఇవ్వడం ఎంత వరకు సమంజసం.. ఇప్పటికైనా తప్పుడు ప్రకటనలు ఇచ్చిన అధికారులపై, తప్పును ఒప్పుగా చిత్రీకరించిన అధికారులపై విచారణ చేస్తారని ఆశిస్తున్నాము.

# 100 రోజుల్లో రూ.6 వేల కోట్ల బకాయిల చెల్లింపు

- మే 29, జూన్ 30, జూలై 30న మూడు విడతల్లో నిధుల విడుదల
- విశ్రాంత ఉద్యోగుల కమ్యూటేషన్ బకాయిలు పూర్తిగా క్లియర్
- మిగిలిన బకాయిలను కూడా దశలవారీగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ
- ఉద్యోగ జేఏసీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు

**హైదరాబాద్, జూలై 30, సిరి న్యూస్:**



తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీని అమలు చేస్తూ 100 రోజుల్లో మొత్తం రూ.6,000 కోట్ల బకాయిల చెల్లింపును పూర్తి చేసింది. ఉద్యోగ జేఏసీ నాయకులకు ఇచ్చిన హామీ మేరకు మూడు విడతల్లో ఈ నిధులను విడుదల చేసిన ప్రభుత్వం, తాజాగా మూడో విడతగా మరో రూ.2,000 కోట్ల విడుదలకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన కమ్యూటేషన్ బకాయిలన్నీ పూర్తిగా చెల్లించబడ్డాయి.

**మూడు విడతల్లో నిధుల విడుదల**

ప్రభుత్వం గత మే 29న తొలి విడతగా రూ.2,000 కోట్లు, జూన్ 30న రెండో విడతగా మరో రూ.2,000 కోట్లు విడుదల చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తాజాగా మూడో విడతగా మరో రూ.2,000 కోట్లను విడుదల చేశారు. దీంతో మొత్తం రూ.6,000 కోట్ల బకాయిల చెల్లింపు ప్రక్రియ పూర్తయింది.

**ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం**

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆర్థిక శాఖ పేర్కొంది. కమ్యూటేషన్ బకాయిలు పూర్తిగా చెల్లించడంతో పాటు, ఇంకా పెండింగ్లో ఉన్న ఇతర బకాయిలను కూడా దశలవారీగా విడుదల చేస్తామని స్పష్టం చేసింది.

**ఉద్యోగుల్లో హర్షం**

బకాయిల చెల్లింపు పూర్తికావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఉద్యోగ జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజ్యసభకు ప్రశ్నాపత్రాల లీకేజీ నిరోధక బిల్లు

**మొదటిపేజీ తరువాయి**

ఏడు గంటల పాటు చర్చించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ప్రశ్నపత్రాల లీకులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని, ఏమాత్రం సహించే ప్రసక్తే లేదన్నారు. పిల్లల భవిష్యత్తును ప్రమాదంలో పడేయడాన్ని అనుమతించ బోమన్నారు. దేశంలోని విద్యార్థులు, యువత సంక్షేమాన్ని పరిరక్షించడంలో ప్రభుత్వ నిబద్ధతకు ఈ బిల్లు నిదర్శనమని చెప్పారు. ఈ బిల్లును తీసుకురావడానికి ప్రధాని ఏ మాత్రం ఆలస్యం చేయలేదని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి ప్రధాని మోదీ కుర్చీ కాపాడారని రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మాట్లాడుతూ.. 'నీట్ పేపర్ లీక్ వల్ల చాలా మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. పేపర్ లీక్ కాకుండా ప్రభుత్వం ఏమాత్రం ముందస్తు చర్యలు చేపట్టలేదు. 2024లోనే ఈ బిల్లును ఎందుకు తీసుకురాలేదు? ఢిల్లీలో విద్యార్థుల విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై అమిత్షా ఎందుకు మౌనంగా ఉన్నారు? ఈ ఘటనకు ఆయన బాధ్యత వహించాల్సిందేనని అన్నారు. నీట్ ప్రశ్న పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం ఆందోళనకు దిగిన వారిపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారని మల్లికార్జున ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులపై బాష్పవాయువు కూడా ప్రయోగించారని తెలిపారు. పోలీసుల తీరుపై కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షా ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఇంతటి దారుణ ఘటనకు అమిత్ షాదే బాధ్యత అని స్పష్టం చేశారు. దీనిపై ఇంతవరకు అమిత్ షా ఎలాంటి ప్రకటన చేయలేదంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఢిల్లీ ఘటనపై నోరు విప్పి మాట్లాడాలంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ఖర్గే డిమాండ్ చేశారు. పేపర్ లీక్ వల్ల విద్యార్థులు నష్టపోవాలా? అని కేంద్రాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. నీట్ పేపర్ లీక్ కారణంగా.. చాలామంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



విద్యార్థుల ఆవేదనను అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా కేంద్రానికి ఖర్గే స్పష్టం చేశారు. విద్యార్థులకు జరిగిన నష్టాన్ని ఎవరు భర్తీ చేయాలి? అని మోదీ సర్కారును ఆయన నిలదీశారు. పేపర్ లీక్ అనేది తలదించుకోవాల్సిన అంశమని ఖర్గే అభివర్ణించారు. 2024లోనే ఈ బిల్లు ఎందుకు తీసుకురాలేదని కేంద్రాన్ని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలుపు తప్ప విద్యార్థులపై ప్రేమ లేదని కేంద్ర వైఖరిని ఎండగట్టారు. బిహార్లో ఆందోళనకు దిగిన విద్యార్థులపై తుపాకులు ఎక్కుబెట్టారని విమర్శించారు. ఆందోళన చేసిన యువత ఉగ్రవాదులు కాదు కదా? అని కేంద్రానికి ఖర్గే చురకలంటించారు.



## వందేమాతరం గీతానికి పార్లమెంట్ ఆమోదం

**మొదటిపేజీ తరువాయి**

బిల్లుకు ఆమోదం తెలిపింది. జాతీయ గేయాన్ని అవమానించడం నేరంగా పరిగణించేలా నేషనల్ ఆనర్ యాక్ట్ 1971 చట్టంలో మార్పుల కోసం కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చిన విషయం తెలిసిందే. రాజ్యాంగం, జాతీయ జెండా, జాతీయ గీతాన్ని అవమానించిన వారికి ప్రస్తుతం గరిష్ఠంగా మూడేళ్ల వరకూ జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. ఇకపై జాతీయ గేయాన్ని అవమానించిన వారికి కూడా ఇదే శిక్ష పడేలా చట్టంలో మార్పులు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపిన ఈ గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో కేంద్రం ఈ గేయానికి మరిన్ని రక్షణలు కల్పిస్తూ తాజా బిల్లును తీసుకొచ్చింది. బంకిమ్ చంద్ర ఛటర్జీ 1875లో ఈ గేయాన్ని రచించారు. ఆనంద్మఠ్ నవలలో భాగంగా తొలిసారి 1882లో ఈ గేయం ప్రచురితమైంది. ఇక ప్రభుత్వ కార్యక్రమాల్లో జాతీయ గేయం ఆలాపనకు సంబంధించి కేంద్రం ఇటీవల రాష్ట్రాలకు నూతన మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. రాజ్యసభలో ఈ బిల్లును జులై 24న ప్రవేశపెట్టగా జులై 29న ఆమోదం లభించింది. నేడు లోక్సభ కూడా బిల్లుకు ఆమోదం తెలిపింది. నీట్ పేపర్ లీక్ వ్యతిరేకంగా ప్రతిపక్షాల నిరసనల నడుమ రెండు సభల్లోనూ బిల్లుకు ఆమోదం లభించింది.

# సూపర్ ఎల్ నినోపై అప్రమత్తం చేయాలి

**సిరిసిల్ల, జూలై 30, సిరి న్యూస్:**

సూపర్ ఎల్ నినో ప్రభావంపై రైతులు, ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, మార్కెటింగ్, వ్యవసాయ, చేనేత జౌళి శాఖ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పిలుపునిచ్చారు. సూపర్ ఎల్ నినోపై కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించగా మంత్రులు తుమ్మల, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపర్ ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో రూపొందించిన పీపీటిని ప్రదర్శించారు. జిల్లా ఎల్ నినో ప్రణాళిక, తెలంగాణ జలసిరి పేరిట రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా పరిధిలో ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయి.. వాటిలో నీటిమట్టం.. ఎన్ని ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు.. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా.. విద్యుత్ సరఫరా తదితర అంశాలపై మంత్రి తుమ్మల ఆరా తీశారు. సూపర్ ఎల్ నినో ప్రభావం దక్షిణ భారత దేశంపై ఎక్కువగా ఉంటుందని, వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని అన్నారు. ఇప్పుడు రిజర్వాయర్లలో ఉన్న నీరు తాగునీటికి మాత్రమే వచ్చే ఏడాది జూలై వరకు వినియోగించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆయన మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. రెండు రోజుల్లో కురిసిన వర్షం పంటలకు కొంత మేలు చేస్తుందని, కానీ పంట పూర్తిగా చేతికి వచ్చే వరకు ఉపయోగపడదని తెలిపారు. రెండు నెలలు వర్షాలు సరిగా కురవక పంటల సాగు గణనీయంగా తగ్గిందని, వచ్చే నెలలో ఏ పంటలు సాగు చేస్తే మేలో రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆరుతడి, స్వల్పకాలిక పంటలు, పప్పు ధాన్యాలు, ఆయిల్ పామ్ సాగు చేసేలా వివరించాలన్నారు. వాటికి కావలసిన అన్ని విత్తనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. మంచి ప్రణాళిక ప్రకారం వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ముందుకు వెళ్లాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతులకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.

**ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా చూడాలి**

గత ఏడాదితో పోలిస్తే భూ గర్భ జలాలు రెండు మీటర్లకుపైగా లోతులోకి వెళ్ళాయని వెల్లడించారు. జిల్లాలోని అన్ని రిజర్వాయర్లలోని నీరు పంటలకు విడుదల చేసే అవకాశం లేదని, భూ గర్భ జలాల సమాచారం అధికారులు ప్రజలు, రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా చూడాలని మంత్రి ఆదేశించారు. తెలంగాణ జలసిరి కింద బోర్ వెల్స్ రీచార్జ్ పనులు, పామ్ పాండ్స్ నిర్మాణ పనులు ముమ్మరంగా చేయించాలని స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, పాఠశాలల ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు. జిల్లాలోని మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని, రిజర్వాయర్ల నీటిని పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పంపింగ్ కోసం కావాల్సిన మోటర్లు అదనంగా సిద్ధంగా ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎరువుల కొరత, ఇతర ఇబ్బందులపై వచ్చే అసత్య ప్రచారాలు చేయకుండా చూడాలని సూచించారు. పోలీస్ అధికారులు శాంతిభద్రతలు పరిరక్షిస్తూనే ప్రతీ అంశంపై దృష్టి సారించాలని ఆదేశించారు. సూపర్ ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.

**రైతులకు అవగాహన కార్యక్రమాలు**

ఎల్ నినో, పంటల మార్పిడిపై జిల్లాలో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు, ఇన్‌చార్జి మంత్రి సూచనలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. జిల్లాలో తాగునీటి సరఫరాకు శ్రీ రాజరాజేశ్వర (మిడ్ మానేరు) జలాశయం కీలకమని తెలిపారు. గత ఏడాది జిల్లాలో లక్షా 85 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారని, ఈ ఏడాది ఇప్పటి వరకు 78 వేల ఎకరాల్లో సాగు అయిందని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతు భరోసా అందుతున్న రైతుల ఫోన్లకు సమాచారం పంపుతున్నామని వెల్లడించారు. ఆగస్టులో సాగు చేసే పంటలపై ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని, రైతులకు మరిన్ని సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లాకు ఆయిల్ పామ్ 1500 ఎకరాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 400 ఎకరాలు పూర్తి చేయించామని, మిగతా పురోగతిలో ఉందని వెల్లడించారు. జలసిరి కింద జిల్లాలో నీటి సంరక్షణ పనులు పకడ్బందీగా చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, వేములవాడ ఆర్డీవో కే ఎస్ బీ కుమారి, డీఆర్డీవో లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**హైదరాబాద్, జూలై 30, సిరి న్యూస్ :**

తీవ్ర వాయుగుండం, చురుగ్గా ఉన్న నైరుతి రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయిలో రెవెన్యూ యంత్రాంగం అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెవెన్యూ, విపత్తు నిర్వహణ(డిజాస్టర్ మేనేజ్‌మెంట్) అధికారులతో ఆయన గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, రాబోయే రెండు రోజుల్లో కురిసే వర్షాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, వాగులు, వంకలు, చెరువులు, జలాశయాల వద్ద ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని, ప్రమాదకర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలు లేదా పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రవాణా, విద్యుత్, తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా(హైడ్రా, జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సాధారణ జీవనానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నాలుగు రోజుల క్రితం వరకు రాష్ట్రంలో 30% మేర ఉన్న వర్షపాతం లోటు రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో భర్తీ అయి దాదాపు సాధారణ స్థాయికి చేరుకుందని మంత్రి తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం గురు, శుక్రవారాల్లో (జూలై 30, 31) రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వివిధ జిల్లాలకు అలర్టులు జారీ అయ్యాయని మంత్రి తెలిపారు. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశామని, అలాగే నిజామాబాద్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశామని తెలిపారు. ఆయా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

**భారీ వర్షా లు కురిసే అవకాశం**

తీవ్ర వాయుగుండం నేపథ్యంలో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం గురువారం వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు జగిత్యాల జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ రెండు జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉమ్మడి నిజామాబాద్‌తోపాటు రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. దీంతో ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్‌తోపాటు హనుమకొండ, జనగాం, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందంటూ ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం ప్రకటించింది.

# ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షా లు

**హైదరాబాద్, జూలై 30, సిరి న్యూస్:**

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కారణంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే రానున్న మరో మూడు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణ వ్యాప్తంగా కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు నదులు, ఉపనదులు పొంగిపొర్లుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ, మహారాష్ట్రల్లోని ఎగువ ప్రాంతాల్లో వర్షాపాతం తీవ్రమవడంతో గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో రాష్ట్రంలోని పలు కీలకమైన నీటిపారుదల ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో జలాశయాలు సంతరించుకుంటున్న జలకళ రైతుల్లోనూ, ప్రజల్లోనూ తీవ్ర ఆనందాన్ని నింపుతోంది. నిజామాబాద్ జిల్లాలోని ప్రతిష్టాత్మక శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం జలాశయంలోకి 12,900 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా, ప్రాజెక్టు నీటి నిల్వ 17.103 టీఎంసీలకు చేరింది. కాకతీయ కాలువ ద్వారా దిగువకు 300 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. అలాగే, నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలంలో ఉన్న స్వర్ణ ప్రాజెక్టుకు ఉదయం వేళకు నీటి సామర్థ్యం అర టీఎంసీ దాటి, ఇన్ ఫ్లో దాదాపు 10 వేల క్యూసెక్కులకు చేరింది. నిర్మల్ జిల్లాకే తలమానికమైన కడెం ప్రాజెక్టుకు వరద నీరు విపరీతంగా పోటెత్తుతోంది. ఉదయం 11:00 గంటల సమయానికి కడెం ప్రాజెక్టుకు ఏకంగా 77,442 క్యూసెక్కుల భారీ ఇన్ ఫ్లో నమోదు కాగా, పరిస్థితికి అనుగుణంగా అధికారులు 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇక జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం వద్ద ప్రాణహిత, గోదావరి ఉభయ నదులు పరవళ్లు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అక్కడ నీటిమట్టం 6.320 టర్ల ఎత్తులో మెట్ల వద్దకు చేరడంతో తీరం కొత్త రూపు సంతరించుకుంది. గోదావరి జలాలు పోటెత్తడంతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కి ఇన్ ఫ్లో భారీగా పెరిగింది. ఎన్డీఎస్ఏ సూచనలను పాటిస్తూ అధికారులు బ్యారేజ్ కి చెందిన మొత్తం 85 గేట్లను ఎత్తి ఉంచారు. ప్రస్తుతం అక్కడ ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో సమంగా 1,01,530 క్యూసెక్కులుగా కొనసాగుతుండటంతో గోదావరి ప్రవాహం దిగువకు వేగంగా పయనిస్తోంది. ప్రాజెక్టుల్లో క్రమంగా నీటి నిల్వలు పెరుగుతుండటంతో నీటిపారుదల శాఖ అధికారులు పరిస్థితిని నిరంతరం సక్షిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురియనుండటంతో 9 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఉమ్మడి కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు భారీ వర్షాల నేపథ్యంలో 6 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్షాలకు ఉత్తర తెలంగాణతో పాటు నిజామాబాద్ జిల్లాలోని చెరువులు, కుంటలు అలుగుపోస్తున్నాయి. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వర్షాలను దృష్టిలో పెట్టుకొని జగిత్యాల జిల్లాలో పాఠశాలలకు సెలవను ప్రకటించారు. ఈ సీజన్‌లో తొలిసారిగా జూరాల ప్రాజెక్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదలారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితోపాటు, పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు గోదావరిలో నీటిమట్టం పెరుగుతోంది. గురువారం ఉదయానికి 27 అడుగులకు చేరింది. నీటిమట్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టుకు వరద పోటెత్తున్నది. దీంతో అప్రమత్తమైన ప్రాజెక్టు అధికారులు ప్రాజెక్టు 6 వరద గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. ఇన్ ఫ్లోగా ప్రాజెక్టులోకి 77,442 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు 6 వరద గేట్లు 10 ఫీట్లు గేట్లు ఎత్తి అవుట్ ఫ్లోగా 67, 000 క్యూసెక్కుల నీటిని దిగవనున్న గోదావరిలోకి అధికారులు వదులుతున్నారు. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు 3.495 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి మట్టం 693.725 అడుగులు 2.212 టీఎంసీలలో ప్రాజెక్టు నీటి సామర్థ్యం కొనసాగుతుంది. కడెం ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రవాహ ప్రాంతాలకు ఎవరు కూడా వెళ్లకూడదని ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రవీణ్ కుమార్ సూచించారు. కడెం ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని అధికారులు కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు మత్తడి పారుతున్నాయి. ఆదిలాబాద్ సహా ఇంద్రవెల్లి, తలమడుగు మండలాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఉట్నూరు, నార్నూరు, జైనూరు మండలాల్లో రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి నర్సాపూర్, శాంతాపూర్ వాగులు పొంగాయి. దీంతో ఆయా ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బ్యారేజ్‌కి వరద ప్రవాహం పోటెత్తుతుంది. గురువారం బ్యారేజ్ వద్ద 81,060 క్యూసెక్కుల వరద ప్రవాహం రాగా బ్యారేజ్‌లోని 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో వరదనీటిని భారీ నీటిపారుదల శాఖ అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా బ్యారేజీకి వరద ప్రవాహం మరింత పెరుగుతుందని, లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించారు. ములుగు జిల్లా వాజేడు మండలం లో కురుస్తున్న భారీ వర్షానికి చీకుపల్లి అటవీప్రాంతంలో ఉన్న తెలంగాణ నయాగర బొగత జలపాతం ఉప్పొంగింది. జలపాతం ముందు ఉన్న సెల్ఫీ వ్యూ పాయింట్‌పై నుంచి స్విమ్మింగ్ పూల్ దుగా ఉధృతంగా ప్రవహించింది. దీంతో బొగత సందర్శనకు అటవీశాఖ అధికారులు మధ్యాహ్నం నుంచి అనుమతి నిలిపివేశారు. తాము టికెట్ తీసుకొని లోపలకు వెళ్లగా అనుమతి లేదని బయటకు పంపించారని, టికెట్ డబ్బులు ఇవ్వాలని అడిగినా అధికారుల నుంచి సమాధానం కరువైందని కొందరు పర్యాటకులు ఆరోపించారు. ఈ విషయంపై ఇన్‌చార్జి రేంజ్ అధికారి నరేందర్‌ను అడగగా అలాంటిదే లేదని, జలపాతం వీక్షించిన తర్వాతే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బయటకు పంపించామని తెలిపారు. ఉదయం 6 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా నమోదయిన వర్షపాతం వివరాలు ఇలావున్నాయి. వాజేడులో అత్యధికంగా వాజేడులో 16.5 సెం.. ఏటూరునాగారం, 15.2, సర్వాయిపేటలో 14.3, జైపూర్‌లో 14 సెం., బెజ్జూరులో 14, సెం.., కన్నాయిగూడెంలో 13 సెం.., వెంకటాపురం, 12.6, ముత్తారం, మహదేవ్‌పూర్ లో 12.2 సెం.., నస్పూర్ 11.8 సెం.. ఆసిఫాబాద్‌లో 11.3 సెం.., సింగరేణి(రెబ్బన)లో 11.2 సెం.., కాగజ్‌నగర్, మేడారంలో 10.6 సెం.., సిర్పూర్(టి)లో 10.5 సెం.., కౌతాలంలో 104, కాటారంలో 10.3, నెన్నెలలో 10.3 సెం.. వర్షపాతం నమోదయింది.

**వర్షా లపై మంత్రి కోమటి రెడ్డి ఆరా**

రాష్ట్రంలోలో రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సక్షా సమావేశం నిర్వహించారు. వర్షాల వల్ల ముందు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలు, ఆర్ అండ్ బీ డివిజన్ల వారీగా రోడ్లు, బ్రిడ్జిలు, లో కాజ్‌వేలు, కల్వర్టుల వివరాలపై ఆరా తీశారు. ముంపు ప్రాంతాల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కల్వర్టులులో కాజ్‌వేలు, కోతకు గురైన రోడ్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు అందరూ ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న రోడ్లు, బ్రిడ్జిల వద్ద తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్ శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ఫీల్డ్ రిపోర్ట్ తయారు చేయాలని, క్షేత్రస్థాయి ఇంజినీర్లతో మొబైల్ ఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని వెల్లడించారు. ఈఎన్సీ నుంచి ఏఈ వరకూ అందరు పూర్తి అలెర్ట్‌గా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## పదవిలో ఉన్నా సామాన్యుడిలా కోర్టుకు హాజరు

**మొదటిపేజీ తరువాయి**

వేధింపుల కారణంగా నాగ రామకృష్ణ కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన రామకృష్ణ కుమార్తె సాహితిని కొత్తగూడెం ప్రభుత్వ హాస్పిటల్‌లో పరామర్శించేందుకు భట్టి విక్రమార్క వెళ్లారు. అయితే కోవిడ్ నిబంధనలు ఉల్లంఘించారంటూ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తనపై నమోదు చేసిన కేసులో భట్టి విక్రమార్క నాంపల్లిలోని స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు (ఎక్సైజ్ కేసెస్) విచారణ నిమిత్తం గురువారం హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా ఒక సాధారణ పౌరుడిలా ఆయన కోర్టుకు హాజరు కావడం అందరినీ ఆశ్చర్యపరిచింది. పాత పాల్వంచకు చెందిన మీసేవ కేంద్ర నిర్వాహకుడు నాగ రామకృష్ణ(45) తల్లి, సోదరితో ఉన్న ఆస్తి వివాదాన్ని పరిష్కరించే నెపంతో నా భార్య శ్రీలక్ష్మి(40)ని తన వద్దకు పంపాలని రాఘవ కోరినట్లు రామకృష్ణ ఆత్మహత్యకు ముందు విడుదల చేసిన సూసైడ్ సెల్ఫీ వీడియోలో కన్నీటిపర్యంతమయ్యారు. మానప్రాణాలకు భంగం వాటిల్లడంతో వేరే మార్గం లేక రామకృష్ణ 2022 జనవరి 3 అర్ధరాత్రి దాటిన తర్వాత భార్య శ్రీలక్ష్మి, కవల కుమార్తెలు సాహిత్య(13), సాహితి(13) లపై పెట్రోల్ పోసి గ్యాస్ లీక్ చేసి నిప్పు అంటించారు. ఈ ఘటనలో రామకృష్ణ, శ్రీలక్ష్మి, సాహిత్య అక్కడికక్కడే మృతిచెందారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సాహితి కూడా చనిపోయింది. అంతకుముందు ఆమెను పరామర్శించేందుకు నాటి సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్క, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, కాంగ్రెస్ నేత ఎడవెల్లి కృష్ణలతో కలిసి 2022 జనవరి 4న కొత్తగూడెం ప్రభుత్వ హాస్పిటల్‌కు వెళ్లగా ఆ సమయంలో కరోనా నిబంధనలు ఉల్లంఘించారంటూ బందోబస్తు విధుల్లో ఉన్న బ్లూకోల్ట్ కానిస్టేబుల్ నాగేశ్వర్‌రావు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు భట్టి విక్రమార్క సహా పలువురు కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేశారు.

## నంది పంప్‌హౌజ్ ద్వారా ఎత్తిపోతలు

**మొదటిపేజీ తరువాయి**

ద్వారా 3,150 క్యూసెక్కుల చొప్పున మొత్తం 4 మోటార్ల ద్వారా 12,600 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేసి నంది రిజర్వాయర్ లోకి ఎత్తిపోస్తున్నారు. అనంతరం అదే పరిమాణంలో నంది రిజర్వాయర్ క్రష్ గేట్ల ద్వారా జలాలు ఏడో ప్యాకేజీ జంట సొరంగాల ద్వారా కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గాయత్రి పంప్ హౌస్ లోకి వెళుతుంది. ఆ పంప్ హౌస్ లోని నాలుగు బాహుబలి మోటార్లను ఆన్ చేసి అక్కడ నుంచి వరద కాలువ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి నీటిని తరలిస్తున్నారు.

## అంగన్‌వాడీల్లో మౌలిక వసతులకు పెద్దపీట

**మొదటిపేజీ తరువాయి**

ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గత ఏడాది కాలంలోనే అదనంగా 5,938 కేంద్రాలకు టాయిలెట్, 3,815 కేంద్రాలకు తాగునీటి, 14,271 కేంద్రాలకు విద్యుత్ సదుపాయం కల్పించినందుకు అధికారులు, సిబ్బందిని అభినందించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖపై మంత్రి సీతక్క సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. మిగిలిపోయిన మౌలిక వసతుల పనులను ఏమాత్రం జాప్యం చేయకుండా పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ వంటి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో సంబంధిత ఏఈలు, డీఈలతో సమన్వయం చేసుకుని పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, ఏ కేంద్రంలో ఏ పని పూర్తయింది, ఇంకా ఎంత పని మిగిలి ఉందన్న వివరాలతో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. చిన్నారులకు అందుతున్న పోషకాహారం, వారి ఎదుగుదలపై శాంపిల్ సర్వే నిర్వహించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. సర్వే ఫలితాల ఆధారంగా పోషకాహార కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. చిన్నారులకు పాలు, బ్రేక్‌ఫాస్ట్ అందించే కార్యక్రమాలను అన్ని జిల్లాల్లో వెంటనే అమలు చేయాలని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు జిల్లాలవారీగా టీచర్లు, ఆయాలతో ప్రత్యేక సదస్సులు నిర్వహించి క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలు, సేవల మెరుగుదలకు సంబంధించిన సూచనలు స్వీకరించి వాటి ఆధారంగా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. టీచర్లు, ఆయాల ఖాళీల భర్తీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. 16 జిల్లాల్లో నియామకాలకు నోటిఫికేషన్లు జారీ అయినట్లు అధికారులు వివరించగా మిగిలిన జిల్లాల్లో ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ టీచర్లకు డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిప్లొమా సర్టిఫికెట్లు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కేంద్రాలు పిల్లల అభ్యాసం, ఆటపాటలు, ఆరోగ్యం, పోషణకు అనువైన వాతావరణంగా మారాలని చెప్పారు. వర్షాల కారణంగా ఎక్కడైనా కేంద్రాన్ని మార్చాల్సి వస్తే చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బస్టాండ్లు వంటి రద్దీ ప్రాంతాల్లో తల్లులు తమ పిల్లలకు పాలిచ్చేందుకు వీలుగా ఇప్పటికే 54 తల్లి ఒడి కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించగా అన్ని జిల్లాలు, ప్రాంతాల్లో ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ప్రతి జిల్లాలో అడాప్షన్ సెంటర్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 17 అడాప్షన్ సెంటర్లు ఉన్నట్లు అధికారులు వివరించారు. పిల్లల సంరక్షణ, దత్తత ప్రక్రియ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సాగేలా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. బాల్య వివాహాల రహిత రాష్ట్రంగా మార్చేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకెళ్లాలని ఆదేశించారు.

**నిధులను పూర్తిగా వినియోగించాలి**

కేంద్రం నుంచి వచ్చే నిధులు పూర్తిస్థాయిలో వినియోగించాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి రూపాయి సమర్థవంతంగా వినియోగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట ప్రభుత్వాల మధ్య సమన్వయం కోసం ప్రత్యేకంగా ఇద్దరు ముగ్గురు అధికారులను నియమించి సమన్వయ వ్యవస్థను మరింత ప్రభావవంతం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయి అధికారుల మధ్య సమన్వయం కోసం కూడా ప్రత్యేక బాధ్యతలు అప్పగించి, రోజువారీ, వారపు నివేదికలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారులు హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలను ఎన్ని సందర్శించారు,

## ఎగుమతుల వృద్ధికి కార్యాచరణ రూపొందించాలి

**హైదరాబాద్, జూలై 30, సిరి న్యూస్:**

రాష్ట్రంలో ఎగుమతుల వృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ఎగుమతిదారుల సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, కొత్త మార్కెట్ల అన్వేషణ, ఎగుమతులకు అనుకూలమైన విధానాల అమలుపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో ఆయన అధ్యక్షతన రాష్ట్ర ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిశ్రమలు, తయారీ యూనిట్లు, వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్, ఫార్మాస్యూటికల్స్, హస్తకళలు, ఐటీ ఆధారిత సేవలు తదితర రంగాల ఎగుమతులను మరింత ప్రోత్సహించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎగుమతుల ద్వారా రాష్ట్ర ఆర్థికాబి □వృద్ధికి మరింత ఊతమివ్వడంతోపాటు తెలంగాణను దేశంలోని ప్రముఖ ఎగుమతి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం నుంచి రూ.1,22,655 కోట్ల విలువైన ఎగుమతులు నమోదయ్యాయని అధికారులు సమావేశంలో తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులు, ఉద్యానవన పంటలు (హార్టికల్చర్), పౌల్ట్రీ ఉత్పత్తులు, వెజిటబుల్ సీడ్స్, రెడ్ చిల్లీ తదితర రంగాల్లో ఎగుమతులను గణనీయంగా పెంచే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు మరింతగా ఎగుమతి చేసేందుకు రాష్ట్రంలో అనుకూల వాతావరణం ఉందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎ|ఫ్‌టీ) అధికారులతో సమన్వయం పెంపొందించి రాష్ట్ర ఎగుమతుల వృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు.

## జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు మాసాయిపేట మల్లేశంకు సన్మానం..

### సామాజిక సేవకు గుర్తింపుగా అవార్డు.



**రామాయంపేట, జులై 30 (సిరి న్యూస్)**

మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మాసాయిపేట మల్లేశంను సన్మానించారు.జిల్లా డిక్కి సంస్థ అధ్యక్షుడు సీతారాం తో పాటు వారి బృందం సభ్యులు గురువారం నాడు మెదక్ పట్టణంలో జరిగిన ఒక సమావేశంలో మల్లేషమును ఘనంగా సన్మానించారు. మల్లేశం చేస్తున్న సామాజిక సేవను గుర్తించి మెదక్ జిల్లా కేంద్రంలో బొకే తో పాటు స్పెషల్ మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిక్కి సంస్థ కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్ తో పాటుగా భైరం స్వామి, కుందేన నాగరాజు, షాదుల్లా, సురేష్, కిరణ్,వినయ్ పాల్గొన్నారు. సామాజిక సేవను గుర్తించి మల్లేషమును సన్మానించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## నిలువ ఉన్న వర్షపు నీరు ను

### తొలగించిన మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య.





**రామాయంపేట, జులై 30 (సిరి న్యూస్)**

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో గత కొన్ని రోజులుగా వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు, మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, వార్డ్ కౌన్సిలర్ గూగులోత్ రవి తో పాటుగా కమిషనర్ రవీందర్ ఆ స్థలాన్ని సందర్శించి, జేసీబీ సహాయంతో నిల్వ ఉన్న వర్షపు నీటిని తొలగించే పనులను ప్రారంభించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు మున్సిపాలిటీ చర్యలు చేపట్టింది. ప్రజల సంక్షేమమే మా లక్ష్యం.. ప్రస్తుత వర్షాకాలంలో ప్రజల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన మున్సిపల్ పాలకవర్గం పరిష్కరిస్తుందని చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్త తెలిపారు ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యురాలు చింతల రాధా భవాని యాదగిరి, కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## పరిష్కార దిశగా మున్సిపల్ కమిషనర్



**తూప్రాన్ జులై 30 సిరి న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోనిగాయత్రి కాలనీలో వర్షపు నీటి నిల్వ సమస్యకు పరిష్కారం దిశగా గురువారం మున్సిపల్ కమిషనర్ చర్యలు చేపట్టారు గాయత్రి కాలనీలో గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల కారణంగా కాలనీలోకి వర్షపు నీరు చేరి స్థానిక ప్రజలకు ఇబ్బందులు ఎదురైనందువల్ల ఈ సమస్యపై ప్రజావాణి కార్యక్రమంలో కాలనీవాసులు చేసిన ఫిర్యాదును మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ ముందస్తు జాగ్రత్త చర్యలను చేపట్టారు వర్షపు నీరు కాలనీలో నిల్వ ఉండకుండా కల్వర్టు ద్వారా నీరు ప్రవహించేలా అవసరమైన కాల్వలను జె సి బి తో ఏర్పాటు చేశారు గాయత్రి కాలనీలో వర్షపు నీటి నిల్వ సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు ప్రజలకు వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా ఉండేలా అధికారులు చర్యలు చేపడుతున్నట్టు మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ తెలిపారు ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై వేగవంతంగా స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

# ఘనపూర్ ప్రాజెక్టును పరిశీలించిన మెదక్ ఎస్పీ





**పాపన్నపేట్ జులై 30 సిరి న్యూస్ :**

మెదక్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏడుపాయలలోని ఘనపూర్ ఆనకట్టను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. ఆనకట్టలోకి వస్తున్న నీటి ప్రవాహం, నీటి మట్టం, పరిసర ప్రాంతాల పరిస్థితిని అధికారులతో సమీక్షించారు. వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతకు ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

ఆనకట్ట పరిసరాల్లోని ప్రమాదకర ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. నీటి ప్రవాహం వద్ద సెల్ఫీలు, వీడియోల కోసం వెళ్లి ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని ప్రజలకు హెచ్చరించారు. వరద నీటిలోకి దిగడం, ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆనకట్ట దిగువ ప్రాంతాల్లో పశువులను మేపే కాపరులు అప్రమత్తంగా ఉండాలని, నీటి ప్రవాహ ప్రాంతాల వైపు పశువులను తీసుకెళ్లవద్దని ఎస్పీ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా పోలీసు సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్‌రెడ్డి, రూరల్ సీఐ కృష్ణమూర్తి, ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది త్వరగా కోలుకోవాలి

- పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి.
- యశోద ఆసుపత్రిలో పరామర్శ.. కుటుంబ సభ్యులకు ధైర్యం.

**మెదక్ జూలై,30(సిరి న్యూస్)**

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అనారోగ్యంతో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్ రెడ్డి గురువారం ఆసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి భార్య, పిల్లలు, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. భగవంతుని ఆశీస్సులతో పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరలోనే పూర్తిగా కోలుకుని ప్రజాసేవలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని



సూచిస్తూ వారికి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా వీరి వెంట మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్య రెడ్డి, మాగంటి సునీత తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల అభ్యున్నతే గీతం లక్ష్యం

- డీవీవీఎస్ఆర్ వర్మ..
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ

**పటాన్చెరు, జూలై 30 (సిరి న్యూస్):**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి విద్యా అవసరాలకు చేయూత అందించడం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రధాన లక్ష్యమని గీతం హైదరాబాద్ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీ



ఎస్ఆర్ వర్మ తెలిపారు. గురువారం రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన విద్యా కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు క్లాస్‌మేట్ నోట్‌బుక్‌లు, స్టేషనరీ కిట్లు, భోజన ప్లేట్లను అందజేశారు. గత 12 ఏళ్లుగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యా సామగ్రిని అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందన్నారు. విద్యతో పాటు సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణకు విశ్వవిద్యాలయం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ పీవీ నాగేంద్రకుమార్, పూర్వ విద్యార్థి అనూజ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తోళ్ల పరిశ్రమ స్థలాలపై కన్ను

- అధికారుల నిర్లక్ష్యం పై బిజెపి ఆగ్రహం
- అక్రమ నిర్మాణాలకు బ్రేకు వేయాల్సిందే
- కమిషనర్ కు బిజెపి వినతి

**జిన్నారం జులై 30 సిరి న్యూస్**

గతంలో తోళ్ల పరిశ్రమ అభివృద్ధి మరియు ఉపాధి కల్పన కోసం కేటాయించిన ప్రభుత్వ భూముల్లో అక్రమ ఇల్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని బిజెపి నాయకులు గురువారం మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. వివరాల్లోకి వెళితే జిన్నారం పురపాలక పరిధిలోని శివానగర్ గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్నటువంటి అపార్ట్మెంట్, ఇళ్ల నిర్మాణం, వెంటనే నిలిపి వేయాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి శ్రేణులు, ఈ సందర్భంగా జిన్నారం బిజెపి మండల



అధ్యక్షులు జగన్ రెడ్డి మాట్లాడుతూ తోళ్ల పరిశ్రమ భూముల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి అక్రమ కట్టడాలను కూల్చివేయాలని ఆయన డిమాండ్ చేశారు. తోళ్ల పరిశ్రమలకు గతంలో కేటాయించిన స్థలాల సరిహద్దులను అణువుగా చేసుకుని అపార్ట్మెంట్లు నిర్మిస్తున్నారని, ఆయన తెలిపారు. అక్రమార్కులతో కుమ్మక్కు ఆరోపణలు క్షేత్రస్థాయి అధికారుల ప్రోత్సాహం లేదా కుమ్మక్కు వల్లే ఈ అక్రమ నిర్మాణాలు సాధ్యమవుతున్నాయని ఆయన ఆరోపణలు చేశారు. తక్షణమే ఉన్నత అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోకపోతే పార్టీ పరంగా పెద్ద ఎత్తున ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ నాయకులు నర్సింగరావు, కుమార్, రాజేందర్ రెడ్డి, కమ్మరి కృష్ణ ఆదిత్య యాదవ్ వడ్ల వెంకటేష్ దుబ్బ శ్రీనివాస్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రద్దీకి చెక్..



- ఎంఐజి–తెల్లాపూర్ మధ్య రెండో రైల్వే అండర్‌పాస్‌కు స్థల పరిశీలన..
- డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో అధికారుల పరిశీలన

**రామచంద్రపురం, జూలై 30 (సిరి న్యూస్):**

ఎంఐజి కాలనీ–తెల్లాపూర్ మధ్య నెలకొన్న తీవ్ర ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రతిపాదిత రెండో రైల్వే అండర్‌పాస్ నిర్మాణానికి అధికారులు గురువారం స్థల పరిశీలన నిర్వహించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పటాన్‌చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ, రాబోయే రెండు రోజుల్లో డిజిటల్ సర్వేను పూర్తి చేసి నివేదికను రైల్వే అధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. పరిశీలనలో తెల్లాపూర్ నెయిబర్‌హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణ ఈశ్వరగారి, స్థానిక నివాసితులు పాల్గొన్నారు. ప్రస్తుతం ఉన్న అండర్‌పాస్ వద్ద నెలకొన్న తీవ్ర ట్రాఫిక్ రద్దీతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, రెండో అండర్‌పాస్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తున్న మెదక్ పార్లమెంట్ సభ్యుడు ఎం. రఘునందన్ రావుకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. రెండో రైల్వే అండర్‌పాస్ నిర్మాణం పూర్తయితే ఎంఐజి కాలనీ, తెల్లాపూర్, పరిసర ప్రాంతాల మధ్య రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి వేలాది మంది రోజువారీ ప్రయాణికులకు ఉపశమనం లభించనుంది.

# భారీ వర్షా ల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## సర్పంచ్ యెంకుగారి ఉమా సంజీవరెడ్డి

**రామాయంపేట, జూలై 30 (సిరి న్యూస్)**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని రామాయంపేట మండలం

ఆర్ వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ యెంకుగారి ఉమా సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ నీరు ప్రవహిస్తున్న ప్రాంతాలను దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్



తీగలు, చెట్లు కూలిన ప్రాంతాల వద్ద అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వాతావరణ శాఖ విడుదల చేసే హెచ్చరికలు, ప్రభుత్వ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి సహాయం పొందాలని తెలిపారు. గ్రామ ప్రజలు పరస్పరం సహకరించుకుంటూ, వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని సూచించారు. ప్రజల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న సర్పంచ్ యెంకుగారి ఉమా సంజీవరెడ్డి, వర్షాకాలంలో అప్రమత్తతే ప్రాణ రక్షణకు మార్గమని అన్నారు. గ్రామ ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో గ్రామ పంచాయతీ యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# ఆఫీసర్స్ బి కేర్ ఫుల్...!

- అధిక వర్షా లతో అప్రమత్తంగా ఉండాలి
- అధికారులకు సెలవులు రద్దు అందుబాటులో ఉండాలి
- కలెక్టరేట్లో 9391942254 కంట్రోల్ రూమ్ ఏర్పాటు.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

**మెదక్ జూలై,30(సిరి న్యూస్)**

అదిక వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని, అధికారులందరూ అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి గూగుల్ మీట్ సమావేశం జిల్లా అధికారులతో నిర్వహించారు. మండలాలవారిగా అదిక వర్షాలతో జరిగిన పరిస్థితులను స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో , స్పెషల్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ...అదిక వర్షాల వల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలందరూ అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావాలన్నారు. అధికారులందరూ




అందుబాటులో ఉండాలని, అత్యవసరం ఉంటే తప్ప అధికారులు సెలవులు పెట్టొద్దన్నారు. కలెక్టరేట్లో 9391942254 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకూడదనీ,అత్యవసర పరిస్థితులలో ప్రజలను రక్షించేందుకు రోప్స్, డ్రోన్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలనీ సూచించారు. చెరువులు, కల్వర్టులు, కుంటలలో నీరు ప్రవాహం రీచ్ అయ్యే అవకాశం ఉన్న దగ్గర సైన్ బోర్డులు పెట్టి చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ హాస్టల్స్ అంగన్వాడి సెంటర్స్, రూఫ్ లీకేజీ ఉన్నట్లయితే



ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లలో ప్రజలకు నివాసం ఉండకుండా చర్యలు చేపట్టాలనీ అధికారులను ఆదేశించారు దూప్ సింగ్ తండా వర్షాలు అధికమై వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తే ప్రజలకు రాకపోకలు ఇబ్బంది కలకుండా ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారించాలన్నారు. జిల్లా పంచాయతీ శాఖ ద్వారా సెక్రటరీలు ఎంపీవో లు సమన్వయంతో శానిటేషన్ పై ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ,నీరు నిల్వ ఉండు ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ ఫాగింగ్ నిర్వహించాలన్నారు. వర్షాలు అధికంగా కురుస్తున్నందు వల్ల విద్యుత్ ప్రమాదాల జరిగే అవకాశం ఉన్నందున తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సి ఈ వో ఎల్లయ్యా, జిల్లా అధికారులు,ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తాసిల్దారులు స్పెషలాఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మో ఎంత ప్రమాదం 'తెగిపడ్డ కరెంటు తీగ

- రాజరాజేశ్వరి కాలనీలో తప్పిన ప్రాణాపాయం
- రోడ్డుపై కరెంటు ఉరి తాళ్లు
- ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించేలా?
- ఇదేనా మీ మెయింటెనెన్స్? రాజరాజేశ్వరి కాలనీలో బలైపోయేది ఎవరు?
- తీగ తెగింది సరే' అధికారుల అలసత్వానికి తెగులు ఎప్పడు వదులుతుంది?
- ఉదయాన్నే ఊపిరి బిగ బట్టేలా చేసిన ఘటన

**అమీన్పూర్ జులై 30 సిరి న్యూస్**



అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని బీరంగూడ రాజరాజేశ్వరి కాలనీ ప్రధాన రహదారిపై గురువారం ఉదయం 7:30 నిమిషాల కు ట్రాన్స్ఫార్మర్ నుండి సప్లై వచ్చే ఎల్ టి లైన్ వైరు ఒక్కసారిగా తెగి కింద పడింది. భయానక వాతావరణం వైర్ కింద పడగానే పెద్ద ఎత్తున పొగలు, స్పార్క్స్ ,నిప్పు రవ్వలు రావడంతో స్థానికులు వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన కాలనీ వాసు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. గంట సేపటికి నిరీక్షణ పిర్యాదు చేసిన గంట తర్వాత విద్యుత్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకోవడంతో స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తెగిపడిన ఎల్టి లైన్ ను తొలగించి కొత్త వైరుతో కనెక్షన్ పునరుద్ధరించే పనులను సిబ్బంది చేపట్టారు. నిత్య రద్దీ ప్రాంతం ఉదయం వేళల్లో వందలాదిమంది పాఠశాల పిల్లలు, ఉద్యోగులు వాహనదారులు ప్రయాణించే అత్యంత రద్దీ రహదారి అది. తృటిలో ప్రాణాపాయం వైరు పడిన సమయంలో ఎవరు దానికి సమీపంలో లేకపోవడంతో పెద్ద ప్రాణ నష్టం తృటిలో తప్పి అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్థానికుల ఆగ్రహం నిర్లక్ష్యంపై ధ్వజమెత్తిన కాలనీవాసులు తీగలు పాత బడినా, వేలాడుతున్న పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారుల అలసత్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మహిళల అభివృద్ధికి మౌలిక సదుపాయాలే మా ప్రాధాన్యం

- మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్
- 60 లక్షల అభివృద్ధి పనులకు దోమడుగులో శంకుస్థాపన
- సీఎస్ ఆర్ నిధులతో మహిళా సంఘ భవనం, రెండు పోచమ్మ ఆలయాల నిర్మాణం

**గుమ్మడిదల, జూలై 30 (సిరి న్యూస్):**



మహిళలు అన్ని రంగాల్లో మరింత ముందుకు సాగేలా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు మున్సిపాలిటీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు గ్రామంలో హెటిరో పరిశ్రమ సీఎస్ ఆర్ నిధులతో సుమారు రూ.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న మహిళా సంఘ భవనం, రెండు పోచమ్మ ఆలయాల నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. వార్డు సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. మహిళలకు శాశ్వత వసతులు కల్పించాలనే ఉద్దేశంతో మహిళా సంఘ భవన నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించేలా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలోపేతం కావడంతో పాటు భక్తులకు సౌకర్యాలు మెరుగుపడేలా రెండు పోచమ్మ ఆలయాల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చిమ్ముల సంధ్య, వార్డు కౌన్సిలర్లు సోనీ, వరలక్ష్మి , విజయలక్ష్మి , మాధవి, రాజశేఖర్, రాజిరెడ్డి, మురళి, సంజీవరెడ్డి, కిషన్, చక్రపాణి, జైపాల్ రెడ్డి, రమేష్, హెటిరో పరిశ్రమ ప్రతినిధులు రామ్మోహన్ రెడ్డి, బి.వి. రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, నాయకులు శేఖర్ రెడ్డి, కృష్ణ, రాజు, గ్రామ పెద్దలు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మున్సిపల్ చైర్మన్ ఆర్థిక సహాయం



**రామాయంపేట, జూలై 30 (సిరి న్యూస్)**

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు లో ఇటీవల కమఠం దేవమ్మ మరణించిన విషయము తెలుసుకున్న మున్సిపల్ చేర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్త విచారం వ్యక్తం చేశారు. గురువారం నాడు చైర్మన్దే వమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి తక్షణ సహాయంగా 5000/- నగదు, 50 కిలోల బియ్యం అందజేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు ఆధ్వర్యంలో నగదు అందించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ గజవాడ నాగరాజు, పార్టీ నాయకులు బైరామ్ కుమార్,చింతల యాదగిరి, మధునాల స్వామి గౌడ్, తొంటవాలి యాదగిరి, గావు భాస్కర్, బొట్ల బాబు ,బొౖరా అనిల్, అసాది రాజు, బైరాం శంకర్,బైరం శ్రీనివాస్, ఒద్ది స్వామి,బైరాం పెద్ద స్వామి,బొౖరా రమేష్,గావు సతీష్,ఉట్ల బాబు, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### గొల్పర్తి గ్రామంలో.......

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 7 వార్డ్ గోల్పర్తి లో బొగ్గుల చిన్న సిద్ధరాములు కుమారుడు మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు .5000 రూ నగదు తో పాటు మరియు 50kg రైస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు చింతల యాదగిరి,తొంటావాలి యాదగిరి, ఎర్రం సత్యం,ఎర్రం యాదగిరి, సాదుల పరుశరములు, పచ్చటి రాము రొయ్యాల స్వామి , పాత నరేష్ , కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# జలకళ సంతరించుకున్న హల్దివాగు చెక్ డ్యాములు

**వెల్దుర్తి,జులై 30,( సిరి న్యూస్):**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లోని హల్దీ వాగు లోని అన్ని చెక్ డ్యామ్ లు మళ్లీ జలకళ సంతరించుకుంది. నాలుగు రోజుల క్రితం నీరు లేక ఎండిపోయిన వాగులో నాటి నుండి మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో భారీగా నీరు చేరింది. దీనితో హల్ది వాగు లో గల అన్ని చెక్ డ్యామ్ ల వద్ద వాగు పరవళ్ళు తొక్కుతూ ఆహ్లాదకరంగా కనిపిస్తుంది. ఈ ఏడాది తొలిసారిగా హల్దీ వాగులోకి నీరు చేరడంతో పరిసర ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు పెరగడంతో పాటు సాగునీటి అవసరాలకు కూడా ఉపయోగపడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు కూడా వాగు వద్దకు చేరుకొని, ప్రవహిస్తున్న నీటిని వీక్షిస్తూ ఆహ్లాదకరంగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, అధికారులు పోలీసులు, హెచ్చరించారు.

# ఘనపూర్ ప్రాజెక్టును పరిశీలించిన మెదక్ ఎస్పీ

**పాపన్నపేట్ జూలై 30 సిరి న్యూస్ :**

మెదక్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏడుపాయలలోని ఘనపూర్ ఆనకట్టను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. ఆనకట్టలోకి వస్తున్న నీటి ప్రవాహం, నీటి మట్టం, పరిసర ప్రాంతాల పరిస్థితిని అధికారులతో సమీక్షించారు. వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతకు ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆనకట్ట పరిసరాల్లోని ప్రమాదకర ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. నీటి ప్రవాహం వద్ద సెల్ఫీలు, వీడియోల కోసం వెళ్లి ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని ప్రజలకు హెచ్చరించారు. వరద నీటిలోకి దిగడం, ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆనకట్ట దిగువ ప్రాంతాల్లో పశువులను మేపే కాపరులు అప్రమత్తంగా ఉండాలని, నీటి ప్రవాహ ప్రాంతాల వైపు పశువులను తీసుకెళ్లవద్దని ఎస్పీ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా పోలీసు సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్‌రెడ్డి, రూరల్ సీఐ కృష్ణమూర్తి, ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ గుమ్మడిదలలో నాన్ టీచింగ్ సిబ్బంది నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**గుమ్మడిదల, జూలై 30 (సిరి న్యూస్):**

గుమ్మడిదల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ సిబ్బంది పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గుమ్మడిదల మండల విద్యాధికారి పోలీణ తెలిపారు. పాఠశాలలో హెడ్ కుక్–1, అసిస్టెంట్ కుక్–2, అటెండర్–1, స్వీపర్–1, నైట్ వాచ్ ఉమెన్–1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. స్వీపర్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు 7వ తరగతి ఉత్తీర్ణత కలిగిన మహిళా అభ్యర్థులు అర్హులని, అటెండర్, హెడ్ కుక్, నైట్ వాచ్ ఉమెన్ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన మహిళా అభ్యర్థులు తమ దరఖాస్తులను అవసరమైన ధ్రువపత్రాలతో ఆగస్టు 5 తేదీ లోపు కేజీబీవీ జిన్నారం పాఠశాలలో సమర్పించాలని సూచించారు. నియామకాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రాంతీయ ఆసుపత్రిలో అన్నదాన



**మునర్సాపూర్ జూలై 30 (సిరి న్యూస్)**

లయన్స్ క్లబ్ పి ఐ డి (పోస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్) ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా గురువారం నర్సాపూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రాంతీయ ఆసుపత్రిలో అన్నదాము చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ జైపాల్, కోశాధికారి కారి వెంకటస్వామి గౌడ్, డాక్టర్ రామకృష్ణ రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస గౌడ్, మాణిక్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వాన దెబ్బకు రోడ్లు రణరంగం.. రంగంలోకి చైర్ పర్సన్!..

- భారీ వర్షా లకు రహదారులు జలమయం..
- గుంతల్లో నీరు.. వాహనదారుల అవస్థలు..
- రంగంలోకి దిగిన చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు..
- తక్షణ మరమ్మతులతో సాధారణమైన రాకపోకలు..



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 30 (సిరి న్యూస్)**

రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో బెల్లంపల్లి పట్టణంలోని పలు ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. రహదారులపై ఉన్న గుంతల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలుచోట్ల వాహనాలు నెమ్మదిగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడగా, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సివిల్ న్యాయస్థానం సమీపంలోని ప్రధాన రహదారిపై భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ద్విచక్ర వాహనదారులు, ఆటో రిక్షా డ్రైవర్లు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నీటితో గుంతలు కనిపించకపోవడంతో వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాల్సి వచ్చింది. సమస్య తీవ్రతను గుర్తించిన మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ వెంటనే అధికారులతో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అధికారుల ఆదేశాలతో యంత్రాల సహాయంతో రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చివేసి, నిలిచిపోయిన వర్షపు నీరు బయటకు వెళ్లేలా చర్యలు చేపట్టారు. అత్యవసరంగా మరమ్మతు పనులు నిర్వహించడంతో కొద్దిసేపటికే ఆ ప్రాంతంలో రాకపోకలు సాధారణ స్థితికి చేరుకున్నాయి.

భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చోట తక్షణ చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ అధికారులు తెలిపారు. ప్రజలు కూడా వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, నీటితో నిండిన రహదారులపై జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు.

# భారతి నగర్ అభివృద్ధి పనులపై కమిషనర్ సృజన సమీక్ష...

## పెండింగ్ సమస్యల పరిష్కారంపై మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి వినతి



**రామచంద్రాపురం, జూలై 30 (సిరి న్యూస్):**

సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సృజన గురువారం భారతి నగర్ డివిజన్‌లో పర్యటించి అభివృద్ధి పనులు, పెండింగ్ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి డివిజన్‌లోని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. పర్యటనలో భాగంగా బీడీఎల్ కాలనీ వద్ద నిర్మించాల్సిన కాంపౌండ్ వాల్, రాయసముద్రం చెరువు సమీపంలోని వర్షపు నీటి కాలువను పరిశీలించారు. ప్రజల భద్రత దృష్ట్యా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి వెంటనే పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని సింధు ఆదర్శ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతరం వార్డు కార్యాలయంలో జరిగిన సమావేశంలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎంఎంటీఎస్ హాల్ట్–విద్యుత్‌నగర్ బీటీ రోడ్డు నిర్మాణాన్ని వేగవంతం చేయడం, చెత్త సేకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం, అమీన్‌పూర్ సర్కిల్‌కు ట్రీ ప్రూనింగ్ వాహనం మంజూరు చేయడం, ఓల్డ్ ఎంఐజీ కాలనీలో పెండింగ్‌లో ఉన్న స్పోర్ట్స్ ఫైల్‌ను త్వరితగతిన పరిష్కరించడం వంటి ప్రధాన సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కమిషనర్ సృజన కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానికులతో సమావేశమై సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు ప్రస్తావించిన అంశాలపై ప్రాధాన్య క్రమంలో చర్యలు చేపట్టి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి వేగం పెంచుతామని హామీ ఇచ్చారు.

# వరద బాధితులకు భరోసా బాట..

- వరద బాధితులకు సర్పంచ్ అండ..
- తక్షణ సాయానికి అధికారులకు ఆదేశాలు..
- నిరాశ్రయులకు ఇళ్ల హామీ..

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 30 (సిరి న్యూస్)**





భారీ వర్షాలకు దెబ్బతిన్న వరద బాధితులకు అండగా నిలిచిన జజ్జరవెల్లి గ్రామ సర్పంచ్ వడుగూరి శాంత చిన్నబాబు సహాయక చర్యలను వేగవంతం చేశారు. బాధితులను స్వయంగా పరామర్శించి, అధికారులతో మాట్లాడి తక్షణ సహాయం అందేలా చర్యలు చేపట్టడంతో పాటు నిరాశ్రయ కుటుంబాలకు తాత్కాలిక ఆశ్రయం కల్పించారు. కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామపంచాయతీ పరిధిలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నష్టపోయిన కుటుంబాలను గ్రామ సర్పంచ్ వడుగూరి శాంత చిన్నబాబు పరామర్శించారు. బాధితుల ఇళ్లను సందర్శించి వారి పరిస్థితిని తెలుసుకుని వెంటనే మండల తహసీల్దార్‌తో దూరవాణిలో మాట్లాడి అత్యవసర సహాయం అందించాలని కోరారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బాధితులకు తాత్కాలిక నివాస సౌకర్యాలు ఏర్పాటు చేయించారు. ఎస్సీ (మాదిగ) సామాజిక వర్గానికి చెందిన ఒంటరి మహిళ కొల్లాపురి రామక్కతో పాటు వృద్ధులు మెరుగు సాలక్క, పోశంలకు ప్రభుత్వ పథకాల ద్వారా నూతన గృహాలు మంజూరయ్యేలా కృషి చేస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వడుగూరి సాయి, బీఆర్ఎస్ యువ నాయకుడు మెరుగు ప్రసాద్ పాల్గొని బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు.

# అధికారుల నిర్లక్ష్యమే అభివృద్ధికి ఆటంకం

- సమస్యల వలయంగా 9వ వార్డు.
- నిధులున్న అభివృద్ధికి ఆటంకం.
- గుంతల మయమైన రోడ్లు, విచ్చలవిడిగా కుక్కలు.
- అధికారులు సమస్యలను వెంటనే పరిష్కరించాలి.
- 9వ కౌన్సిలర్ జుబేర్ అహ్మద్

**మెదక్ జూలై 30 (సిరి న్యూస్)**





నిధులున్న అధికారుల నిర్లక్ష్యంతో 9వ సమస్యల వలయంగా మారిందని వార్డు కౌన్సిలర్ జుభేర్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం మెదక్ మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో నెలకొన్న సమస్యలపై అధికారులను నిలదీశారు.ఎన్నో సంవత్సరాలుగా గుంతలమయంగా ఉన్న రోడ్ల కారణంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారిందన్నారు.వార్డులో వీధి దీపాలు పనిచేయకపోవడం, శానిటేషన్ నిర్వహణలో లోపాలు, ఇంటింటికీ చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే మెదక్ పట్టణంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా పెరిగి చిన్నారులు కుక్కకాటుకు గురవుతున్నారని, ప్రజల భద్రత దృష్ట్యా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మెదక్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిధులు తీసుకొచ్చినప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి పనులు ఆలస్యమవుతున్నాయని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే అన్ని పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, 9వ వార్డుకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కౌన్సిలర్ జుబేర్ అహ్మద్ కోరారు.

# ఎస్ఐఆర్..గడువు గడియారం టిక్..టిక్..!

- ఎస్ ఐఆర్ కౌంట్ డౌన్.. నాలుగు రోజులే మిగిలాయి!..
- లక్ష్యం దూరంలోనే.. అధికారులకు టెన్షన్!..
- ఇంటింటి సర్వే స్పీడ్.. బీఎల్ వోలకు నిద్రలేని రోజులు!..
- పేరు చెక్ చేసుకోండి.. లేదంటే ఓటు మిస్ అయ్యే ఛాన్స్!..





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 30 ( సిరి న్యూస్**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ చివరి దశకు చేరింది. గడువు ముగియడానికి కేవలం నాలుగు రోజులే మిగిలి ఉండటంతో యంత్రాంగం, రాజకీయ పార్టీలు, ఓటర్లు ఉత్కంఠకు లోనవుతున్నారు. మేడ్చల్ జిల్లావ్యాప్తంగా ముఖ్యంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రేయింబవళ్లు తేడా లేకుండా అధికారులు శ్రమిస్తుండటంతో పరిస్థితి మిషన్ మోడ్ లో నడుస్తోంది..

**ఆగస్టు 3 తుది గడువు..**

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ వందశాతం పూర్తి చేయాల్సిన తుది తేదీ ఆగస్టు 3. కొత్త ఓటర్ల నమోదు, మృతులు లేదా శాశ్వతంగా వలస వెళ్లినవారి తొలగింపు, డూప్లికేట్ ఎంట్రీల సవరణ వంటివి ఇందులో భాగం. గడువు దాటితే ఏం జరుగుతుందన్న స్పష్టత లేకపోవడంతో ప్రతి అధికారి దీన్ని పెద్ద ఒత్తిడిగా భావిస్తున్నారు..

**సగం దూరంలోనే పురోగతి!..**

కొన్ని డివిజన్లలో ఇప్పటివరకూ 40 నుంచి 55 శాతం పని మాత్రమే పూర్తయినట్టు అధికార వర్గాల సమాచారం. ఇళ్లకు తాళాలు, నివాసితులు ఉద్యోగరీత్యా బయట ఉండటం, గేటెడ్ కమ్యూనిటీల్లోకి ప్రవేశం లభించకపోవడం వంటివి వేగానికి అడ్డంకిగా మారాయి. దీంతో మిగిలిన 45-60 శాతం పనిని నాలుగైదు రోజుల్లోనే పూర్తి చేయాల్సిన ఒత్తిడితో ప్రతి బీఎల్‌వో రోజుకు రెట్టింపు ఇళ్లను కవర్ చేయాల్సి వస్తోంది..

**తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి దాకా..**

బీఎల్‌వోలు, బీఎల్‌ఏలతో పాటు మున్సిపల్ సిబ్బంది, డిప్యూటీ కమిషనర్లు సైతం పూర్తిగా రంగంలోకి దిగారు. తెల్లవారుజామున 6 గంటలకే విధుల్లోకి దిగుతున్న వీరు, ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ల వివరాల సేకరణ, ఆధార్ అనుసంధానం, ఫారాల పంపిణీ, డేటా ఎంట్రీ వంటి పనుల్లో నిమగ్నమవుతున్నారు. రాత్రి డేటా అప్‌లోడ్, రిపోర్టింగ్ పనులతో అర్ధరాత్రి 12-1 గంట వరకూ కొనసాగుతున్న ఈ 18 గంటల శ్రమ నిజంగా అభినందనీయమని పలువురు కొనియాడుతున్నారు..




**కాంగ్రెస్, బీఆర్ఎస్ యుద్ధప్రాతిపదికన రంగంలోకి..**

తమ మద్దతుదారుల ఓట్లు జాబితా నుంచి గల్లంతవుతాయన్న ఆందోళనతో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో దూకుడు పెంచాయి. బూత్ కమిటీలతో సమావేశాలు, బీఎల్‌ఏల ద్వారా క్రాస్ చెక్, తప్పిపోయిన పేర్లపై వెంటనే ఫిర్యాదులు,ఇలా పార్టీలు పోటాపోటీగా రంగంలో ఉన్నాయి..

**ఓటర్లకు హెచ్చరిక: ఇప్పుడే చెక్ చేసుకోండి!..**

తమ పేరు జాబితాలో సరిగ్గా నమోదైందో లేదో ప్రతి ఓటరూ స్వయంగా ధ్రువీకరించుకోవాలని అధికారులు కోరుతున్నారు. బీఎల్‌వో వచ్చినప్పుడు అవసరమైన పత్రాలు వెంటనే అందించాలని, ఇల్లు తాళం వేసి ఉంటే బీఎల్‌వో కోసం వేచి చూడకుండా దగ్గరలోని బూత్ కార్యాలయాన్ని నేరుగా సంప్రదించాలని సూచిస్తున్నారు. లేదంటే గడువు తర్వాత ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. రానున్న నాలుగు రోజులు జిల్లా రాజకీయ, పరిపాలనా వర్గాలకు అత్యంత కీలకం కానుంది. గడువులోగా లక్ష్యం చేరుతారా, లేదంటే ఆగస్టు 3 తర్వాత పొడిగింపు దిశగా అడుగులు పడతాయా అన్నది చూడాల్సిందే..

# డెవిల్ ట్రీ.. డేంజరస్!

ప్రకృతిలో ఎన్నో రకాల చెట్లను చూస్తుంటాం. వాటిలో పనికొచ్చేవి ఉంటాయి. పనికిరానివి కూడా ఉంటాయి. అయితే, చాలామందికి మొక్కల్ని ఇంట్లో పెంచుకోవడం అంటే ఇష్టం ఉంటుంది. అందుకోసం రకరకాల మొక్కల్ని ఇంట్లో అందంగా ఉంటాయని పెంచుకుంటారు. కానీ, వాటితో ఎలాంటి ప్రయోజనం ఉండదు. కొన్నిసార్లు అవి డేంజర్ కూడా. అయితే, అలా ఇష్టంగా పెంచుకునే ఒక చెట్లలో కోనో కార్పస్ ఒకటి. అయితే ఈ చెట్టు చాలా డేంజరస్ అని, వీటిని వెంటనే తొలగించాలని.. ఏకంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం ఆదేశించారు. ఆయన అలా ఎందుకు చెప్పారో తెలియాలంటే ఈ చెట్ల గురించి తెలుసుకోవాలి.



సాధారణంగా ఈ కోనో కార్పస్ మొక్కను నాటిన కొన్ని వారాల్లోనే ఏపుగా పెరుగుతుంది. ఈ చెట్లు ఏపుగా పెరుగుతాయి. వీటిని చాలామంది ఇళ్లలో పెంచుకోవడానికి ఇష్ట పడుతుంటారు. అలాగే నర్సరీల్లో, రోడ్డు డివైడర్ల మధ్యలో కూడా పెంచుతుంటారు.. ఈ చెట్లు చూడటానికి అందంగా కనిపిస్తున్నా.. అవి చాలా డేంజర్ అని చెప్తున్నారు. అంటున్నారు. అందుకే ఈ మొక్కల్ని నాటొద్దని అధికారులు కూడా సూచిస్తున్నారు. ఎందుకంటే.. ఈ చెట్లకు అక్టోబర్ నుంచి జనవరి వరకు పువ్వులు పూస్తాయి. ఈ చెట్ల పువ్వుల పుప్పొడి కారణంగా ఆస్తమా, శ్వాసకోస ఇబ్బందులు వస్తాయి. ఈ చెట్టు ఏపుగా పెరిగిన తర్వాత.. వేరు ఏకంగా 80 మీటర్ల వరకూ భూమిలోకి వెళ్లి నీళ్లను తాగేస్తుందంట. ఈ కోనో కార్పస్ చెట్లను డెవిల్ ట్రీ అని, తెలుగులో అయితే ఏడాకుల చెట్టు అని కూడా పిలుస్తారు.



### అధికారులకు ఆదేశం

"కోనో కార్పస్ చెట్లను గతంలో తన ఫాంహౌస్‌లో పెంచా.. అయితే వాటితో ప్రమాదం అని తెలిసి తొలగించా"న్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. కాకినాడలో మొత్తం 4,602 కానో కాన్ఫరస్ చెట్లు ఉన్నట్లు గుర్తించారు అధికారులు. ఈ చెట్లను దశల వారీగా తొలగించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు.





## పిల్లల ఆరోగ్యం కోసం..

వానాకాలంలో పిల్లలు ఎక్కువగా రోగాల బారిన పడుతుంటారు. అలా కాకూడదంటే.. కొన్ని జాగ్రత్తలు పాటించాలి అంటున్నారు నిపుణులు. అవేంటంటే..



కలుషిత నీటి వల్ల వ్యాధులు వచ్చే అవకాశాలు చాలా ఎక్కువ. అందుకే ఈ సీజన్‌లో ఫిల్టర్ చేసిన లేదా మరిగించి చల్లార్చిన నీరు మాత్రమే తాగాలి.



పిల్లల వాటర్ బాటిల్స్ డైలీ క్లీన్ చేయాలి. వాటర్ క్వాలిటీ కూడా చెక్ చేయాలి.



టైఫాయిడ్, హెపటైటిస్ ఎ వంటి వ్యాధులు రాకుండా పిల్లలకు టీకాలు వేయించాలి.



పోషకాహారం తినిపిస్తే పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో ఇమ్యూనిటీ పవర్ పెరిగి, వ్యాధుల ముప్పు తగ్గుతుంది.



ఈ సీజన్‌లో పిల్లలకు విటమిన్ సి ఉండే నారింజ, నిమ్మ, ద్రాక్ష, పైనాపిల్ వంటి పండ్లు బెస్ట్. ఆకుకూరల్లో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ హెల్త్‌కు మంచిది.



కూరగాయల సూప్, చికెన్ సూపుల్లో పోషకాలు ఉంటాయి. పిల్లలను హైడ్రేట్‌గా ఉంచుతాయి.



పరిశుభ్రత పాటించాలి. చేతులు శుభ్రంగా కడుక్కునేలా పిల్లలను ప్రోత్సహించాలి. బయటకు వెళ్లిన తర్వాత, తినే ముందు, టాయిలెట్ వాడిన తర్వాత చేతులు సబ్బుతో కడిగేలా అలవాటు చేయాలి.

వర్షంలో తడిసిన పిల్లలకు శుభ్రమైన నీటితో స్నానం చేయించాలి. అలాగే ఇంటిని ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలి.

## బాధను మరిచి.. బాధ్యత వైపు అడుగులేసి..




భారతదేశంలో అత్యంత సంపన్నమైన అంబానీ కుటుంబం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆ ఫ్యామిలీ గురించి ఎప్పుడూ ఏదో ఒక వార్త వస్తూనే ఉంటుంది. అన్నదమ్ములైన ముఖేష్, అనిల్ అంబానీలు ఇద్దరూ ప్రముఖ వ్యాపారవేత్తలు. ఈ ఇద్దరు సోదరుల గురించి తరచుగా వార్తల్లో చూస్తుంటాం. కానీ, వాళ్ల కుటుంబంలోని మిగతా వాళ్ల గురించి బయటి ప్రపంచానికి చాలా తక్కువ తెలుసు. వాళ్లలో అంబానీల సోదరి కూడా ఒకరు. పేరు నీనా కొఠారి. ఆమె కూడా ప్రముఖ వ్యాపారవేత్త. కొఠారి షుగర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ చైర్‌పర్సన్ అయిన నీనా ఆ కంపెనీని డెవలప్ చేసింది.

నీనా.. రిలయన్స్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు దివంగత ధీరూభాయ్ అంబానీ కుమార్తె. ఆమె 2003లో తన కెరీర్‌ని జావాగ్రీన్ ఫుడ్, కాఫీ ఫ్రాంచైజీతో ప్రారంభించింది. జావాగ్రీన్ ఇతర ప్రధాన కాఫీ చెయిన్‌ల లాగానే ప్రజాదరణ పొందింది. 1986లోఆమె వ్యాపారవేత్త భద్రశ్యామ్ కొఠారిని వివాహం చేసుకుంది. వాళ్లకి కూతురు నయనతార, కొడుకు అర్జున్ సంతానం. అయితే, 2015లో భర్త క్యాన్సర్‌తో మరణించాడు. దాంతో వారి ఇద్దరు పిల్లల్ని పెంచే బాధ్యత ఆమె ఒక్కదానిపై పడింది. అది ఆమెకు కష్టమైన సమయం అయినప్పటికీ, ఆమె సవాలును స్వీకరించింది. ఇంటి బాధ్యతే కాదు.. వారి కుటుంబ వ్యాపారమైన కొఠారి షుగర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ బాధ్యతను కూడా ఆమె స్వీకరించింది.

### ఆమె జీవితంలో ఒక మలుపు

కొఠారి షుగర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ ప్రస్తుతం తమిళనాడులోని చెన్నైలో ఉంది. ఏప్రిల్ 8, 2015న చైర్‌పర్సన్‌గా నీనా కొఠారి నియామకం అయింది. ఆమె తెలివితేటలు, పట్టుదలతో వ్యాపారాన్ని సక్సెస్ బాటలో నడిపించింది. ఆమె కొఠారి పెట్రో కెమికల్స్ లిమిటెడ్, కొఠారీ సేఫ్ డిపాజిట్స్ లిమిటెడ్ అనే మరో రెండు కంపెనీలకు బాధ్యత వహిస్తుంది. కార్పొరేట్ షేర్‌హోల్డింగ్‌లు.. నీనా నికర విలువ రూ. 52.4 కోట్ల కంటే ఎక్కువ. కొఠారి షుగర్స్ & కెమికల్స్ లిమిటెడ్, చక్కెర పరిశ్రమలో ఒక కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 435 కోట్లుగా అంచనా.

### పిల్లులు సెటిల్ అయ్యారు

కొఠారి షుగర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆమె కొడుకు అర్జున్ తన తల్లితో కలిసి పనిచేస్తున్నాడు. కూతురు నయనతారకు.. కేకే బిర్లా మనవడు షమిత్ భారతియాతో వివాహం జరిగింది.



# 'శ్రీనివాస మంగాపురం'తో ఆకట్టుకున్న జయకృష్ణ–రాషా తడాని

## లవ్, యాక్షన్, ఎమోషన్స్‌తో అలరించిన అజయ్ భూపతి చిత్రం

**హైదరాబాద్, జూలై 30:** ఘట్టమనేని కుటుంబం నుంచి హీరోగా పరిచయమైన జయకృష్ణ, ప్రముఖ నటి రవీనా టండన్ కుమార్తె రాషా తడాని జంటగా నటించిన 'శ్రీనివాస మంగాపురం' చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆర్ఎక్స్ 100, మంగళవారం చిత్రాలతో గుర్తింపు పొందిన దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఈ చిత్రం ప్రేమ, యాక్షన్, కుటుంబ భావోద్వేగాల మేళవింపుగా రూపొందింది. తిరుపతి నేపథ్యంలో సాగే ఈ కథలో నగరానికి వచ్చిన శ్రీను (జయకృష్ణ) ప్రభావశీలి పెద్దిరెడ్డి (శ్యామ్) కుమార్తె మంగ (రాషా తడాని)ని ప్రేమిస్తాడు. ఆమె జీవితానికి సంబంధించిన ఓ రహస్యం వెలుగులోకి రావడంతో కథ ఆసక్తికర మలుపులు తిరుగుతుంది. శ్రీను గతం, మంగతో ఉన్న అనుబంధం, వెంకటప్పయ్య (మోహన్ బాబు), లక్ష్మీపతి మధ్య జరిగిన సంఘటనలు చివరికి కథను భావోద్వేగభరిత క్లైమాక్స్‌కు తీసుకెళ్తాయి. సినిమా తొలి భాగం ప్రేమకథ, పాటలు, కామెడీతో సాగగా.. ద్వితీయార్థంలో ఫ్లాష్‌బ్యాక్, యాక్షన్, ఎమోషనల్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. దర్శకుడు అజయ్ భూపతి ఈసారి ప్రయోగాల కంటే కమర్షియల్ అంశాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. కథలో కొత్తదనం తక్కువగా ఉన్నప్పటికీ, భావోద్వేగాలు, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు బలం చేకూర్చాయి. హీరో జయకృష్ణ తొలి చిత్రంలోనే మంచి నటన కనబరిచారు. ముఖ్యంగా భావోద్వేగ, యాక్షన్ సన్నివేశాల్లో ఆకట్టుకున్నారు. రాషా తడాని తన అందం, అభినయంతో ప్రేక్షకులను మెప్పించారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మోహన్ బాబు తన అనుభవంతో పాత్రకు బలం చేకూర్చగా, శ్యామ్ ప్రతినాయకుడిగా ఆకట్టుకున్నారు. బ్రహ్మాజీ, నరేష్‌ల హాస్య సన్నివేశాలు వినోదాన్ని పంచాయి. సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం సినిమాకు మరో ప్రధాన బలంగా నిలిచాయి. నిర్మాణ విలువలు, ఛాయాగ్రహణం కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. మొత్తంగా 'శ్రీనివాస మంగాపురం' ప్రేమ, యాక్షన్, భావోద్వేగాలతో కూడిన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరిస్తోంది. కొత్త జంట జయకృష్ణ--రాషా తడాని నటన ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

# దృశ్యకావ్యంలా 'రామాయణ' ట్రైలర్




### హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో నితీశ్ తివారీ మాయాజాలం..

## రణ్‌బీర్, యశ్ పాత్రలు హైలైట్





ముంబై, జూలై 30: భారతీయ ఇతిహాసాల్లో చిరస్థాయిగా నిలిచిన రామాయణం మరోసారి వెండితెరపై అద్భుత దృశ్యకావ్యంగా ఆవిష్కృతం కానుంది. దర్శకుడు నితీశ్ తివారీ తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణ' ట్రైలర్ విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అత్యున్నత నిర్మాణ విలువలు, హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్, అద్భుత గ్రాఫిక్స్‌తో రూపొందిన ట్రైలర్ సినిమాపై భారీ అంచనాలను మరింత పెంచింది. ట్రైలర్ ప్రారంభంలో 'దేవలోకం.. భూలోకం.. పాతాళలోకం.. ముల్లోకాల్లో ఇక ఒక్కటే సామ్రాజ్యం.. రావణ రాజ్యం' అనే డైలాగ్‌తో రావణుడి పాత్రలో యశ్‌ను పరిచయం చేశారు. అనంతరం 'చీకట్లను పారదోలేందుకు ప్రతి యుగంలోనూ శ్రీమహావిష్ణువు అవతరిస్తాడు' అనే నేపథ్యంతో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్‌ను చూపించిన తీరు ఆకట్టుకుంటోంది. ప్రశాంతత, ధర్మనిష్ఠను ప్రతిబింబించే రాముడిగా రణ్‌బీర్ నటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీతారాముల కల్యాణం, వనవాసం, రావణుడితో యుద్ధం వంటి కీలక ఘట్టాలను విజువల్ వైభవంతో ఆవిష్కరించారు. సాధారణంగా మృదుస్వభావిగా కనిపించే సీతాదేవిని ఈ చిత్రంలో ఖడ్గం పట్టిన యోధురాలిగా చూపించడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. పుష్పక విమానాన్ని భారీ తామరపువ్వు ఆకారంలో డిజైన్ చేయగా, జటాయువు, ఐరావతం వంటి పాత్రలను అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్‌తో తీర్చిదిద్దారు. హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవీ దూబే, భరతుడిగా ఆదినాథ్ కొఠారే, కైకేయిగా లారా దత్త, మంథర పాత్రలో శీబా చద్దా తమ పాత్రలకు న్యాయం చేసినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. శూర్పణఖ పాత్రలో రకుల్ ప్రీత్ సింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, వివేక్ ఒబెరాయ్ విద్యుజ్జిహ్వ పాత్రలో కనిపించారు. పరశురాముడి పాత్రలోనూ రణ్‌బీర్ కనిపించడం ప్రేక్షకులకు సర్‌ప్రైజ్‌గా మారింది. ప్రపంచ ప్రఖ్యాత సంగీత దర్శకుడు హాన్స్ జిమ్మర్, ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ అందించిన నేపథ్య సంగీతం ట్రైలర్‌కు మరింత బలం చేకూర్చింది. విజువల్స్‌కు తగ్గట్టుగా సంగీతం ప్రతి సన్నివేశాన్ని మరింత భావోద్వేగంగా మలిచింది. దాదాపు రూ.4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. తొలి భాగం ఈ ఏడాది దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రామానంద్ సాగర్ రూపొందించిన రామాయణం ధారావాహికలో రాముడిగా నటించిన అరుణ్ గోవిల్ ఈ చిత్రంలో దశరథుడి పాత్రలో కనిపించనున్నారు. ట్రైలర్ విడుదలతో భారతీయ సినీ ప్రేక్షకుల్లో ఈ చిత్రంపై అంచనాలు మరింత పెరిగాయి.

# ఆస్ట్రేలియా వెకేషన్‌లో త్రిష..

### ఒక్క క్యాప్షన్‌తో మొదలైన చర్చ



స్టార్ హీరోయిన్ త్రిష తాజాగా చేసిన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ధనుష్‌తో మ-రోసారి వెంకీ అట్లూరి.. ధనుష్ 'సార్' సినిమాతో తెలుగు, తమిళ ప్రేక్షకులను ఒకేసారి ఆకట్టుకున్న దర్శకుడు వెంకీ అట్లూరి. తమిళ స్టార్ ధనుష్‌తో మరోసారి జతకట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని వెంకీ అట్లూరి తాజాగా ఓ ఇంటర్వ్యూలో అధికారికంగా వెల్లడించారు. ఇప్పటికే ధనుష్‌కు కొత్త కథకు సంబంధించిన స్టోరీ లైన్ వినిపించానని, ఆయన నుంచి సానుకూల స్పందన లభించిందని వెంకీ తెలిపారు. ప్రస్తుతం తాను తెరకెక్కిస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమా విడుదలైన తర్వాత ఈ కథపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టి ప్రీ-ప్రొడక్షన్ పనులు ప్రారంభిస్తానని చెప్పారు. ఈసారి ధనుష్‌ను పూర్తిగా భిన్నమైన అవతారంలో చూపించబోతున్నట్లు వెంకీ అట్లూరి వెల్లడించారు. 'పోలీస్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే యాక్షన్ ఎమోషనల్ డ్రామాగా ఈ సినిమా రూపొందనుంది. కథలో బలమైన భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలకు కూడా పెద్దపీట వేయనున్నాం' అని చెప్పారు. గతంలో వెంకీ అట్లూరి దర్శకత్వంలో ధనుష్ నటించిన 'సార్' (వాతి) చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా మంచి విజయాన్ని సాధించింది. ముఖ్యంగా విద్యా వ్యవస్థ నేపథ్యంలో రూపొందిన ఆ చిత్రం ఇద్దరికీ మంచి గుర్తింపును తీసుకొచ్చింది. ఇప్పుడు అదే విజయవంతమైన కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నటీనటులు, నిర్మాత, షూటింగ్ షెడ్యూల్ వంటి పూర్తి వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ప్రస్తుతం వెంకీ అట్లూరి 'విశ్వనాథ్ అండ్ సన్స్' పనులతో బిజీగా ఉండగా, ధనుష్ కూడా వరుస చిత్రాలతో తీరిక లేకుండా ఉన్నారు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో రానున్న కొత్త సినిమా ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.